మనం
గోదావరి జిల్లాలు
బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 12



2 లో

జన్మభూమితో జనం వెంట

జన్మభూమి కార్యాక్రమల ద్వారా తగ్గుతున్న ప్రజా సమస్యలు

ఉపముఖ్యమంత్రి ఎన్.చినరాజప్ప

జన్మభూమి - మాఊరు కార్యక్రమం జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తొలిరోజు పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు.





కాకినాడ, మనం బ్యూరో

తాడేపల్లిగూడెంని నెంబర్‌వన్‌గా చేస్తా

దేవాదాయ శాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు



2 లో

2 లో



జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జవహర్

సెంటర్‌స్ప్రెడ్‌లో

బిల్లుల జాప్యంపై నిలదీసిన రైతులు

అంధకారంలో పెద్దాసుపత్రి



అవస్థలు పడ్డ రోగులు

..వివరాలు 12లో

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివ

ఉండి, మనం న్యూస్: ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి – మా ఊరు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని స్థానిక ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండల పరిధిలో కలిగొట్ల, ఆరేడు గ్రామాలల్లో మంగళవారం జన్మభూమి – మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన సభలకు ఆయా గ్రామాల సర్పంచులు సత్యవతి, సోమేశ్వరరావులు అధ్యక్షత వహించారు. సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యలను జన్మభూమి – మా ఊరు ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న సమ్యలు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి పండ్లు, పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సత్యతులసి స్పెషల్ ఆఫీసర్ మహ్మద్ ఆజీజ్, ఎంపిపి దలియాలక్ష్మి, సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాసు, ఎంఆర్ఓ దుర్గాకిషోర్, ఎంపిడిఓ రెడ్డియ్య, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

కొడమంచిలిటిమెరకలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పెనుగొండ, జనవరి 2, మనం న్యూస్: ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఆదర్శనీయమని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర సీతారామ్ అన్నారు. ఆచంట మండలం కొండమంచిలి టిమెరకలో జరిగిన క్రిస్మస్ వేడుకలో ఆయన పాల్గొని క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత ప్రేమ, సహనంతో ముందుకు నడవడానికి క్రీస్తు బోధనలు మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్‌చేసి క్యాండిల్ లైట్‌సర్వీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో స్థానిక పాస్టర్ శ్యామ్యూల్‌జాన్‌మోరిస్, ఎయంసీ ఛైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు, గ్రామసర్పంచ్ చిలుకూరి శ్రీనివాస్ మరియు సంఘస్థులు, విశ్వాసులు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జవహర్



కొవ్వూరు, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా అమలుచేస్తోన్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ పేదవారికి చేరేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్ జవహర్ అన్నారు. మంగళవారం ఆరికిరేవుల, కుమారదేవం గ్రామాల్లో 5 విడత జన్మభూమి కార్యక్రమంలో మంత్రి జవహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు అభివృద్ధిపరచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు సామాజిక, నీటి, ఆహార, ఆరోగ్యభద్రత కల్పిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు, పెన్షన్లు, సామాజిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయంగా జన్మభూమి-మావూరు, మంచి పరిష్కారవేదికగా ఉపయోగపడుతుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతీ పేద వారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. ఆహార భద్రత, వ్యవసాయ భద్రత, జీవన భద్రత, ఆరోగ్య భద్రత పేద ప్రజలకు ఒక భద్రతలను కల్పిస్తోందన్నారు. వ్యవసాయ రైతులకు ఋణమాఫీ పథకం ద్వారా ఋణాలు మాఫీ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనత అని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో రోడ్లు డ్రైన్లు అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా పేద ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా 2 వేల మందికి సుమారు 10 కోట్ల రూపాయలు పేద ప్రజలకు వైద్య సహాయం అందించడం జరిగిందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం ద్వారా తల్లి, బిడ్డను సురక్షితంగా వాళ్ళ ఇంటిదగ్గరే దింపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి పేద కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వై సత్యనారాయణ రావు, ఎంపిపి వాడవెల్లి రాజ్యలక్ష్మి, జడ్‌పిటిసి గారపాటి శ్రీదేవి, ఏఎంసి ఛైర్మన్ వేగిచిన్నా, ఎండిఓ ఎ రాము, మండల తహసీల్దార్ కె విజయ్‌కుమార్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జన్మభూమితో జనం వెంట

కాకినాడ, మనం బ్యూరో: రాష్ట్రంలో అర్హులైన వారికందరికి పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తొలిరోజైన మంగళవారం పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఉప ముఖ్యమంత్రి రాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 65 సంవత్సరాలు దాటిన పేద వయోవృద్ధులకు, వైద్యులచే ధృవీకరణ పొందిన వికలాంగులకు, వితంతువులకు ఈ పింఛన్లు అందజేస్తామని, అదే విధంగా నివేశన స్థలాలు కలిగి ఉన్న వారందరికి గృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వచ్చే 2 సంవత్సరాలలో 19 లక్షల గృహాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర ప్రణాళిక అమలు చేస్తుందన్నారు. అదే విధంగా సాగునీటి సౌకర్యం పెంపొందించడానికి అనేక ప్రాజెక్టులు అమలు చేస్తున్నామని దీనిలో భాగంగా జిల్లాలో 1650కోట్లతో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా యస్.సి.బి.సి.లకు 35000 రూపాయలు పెళ్లికానుకగా మార్చి నెల నుండి అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 4 విడతలుగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు చాలా వరకు పరిష్కారం చేయడం జరిగిందని దీని మూలంగా 5వ విడత జన్మభూమిలో ప్రజల నుండి తక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సమాచార, సాంకేతిక విధానం ద్వారా ప్రత్యేక సర్వే నిర్వహించి, ప్రజల అవసరాలను కుటుంబాల వారీగా తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పట్టణ ప్రాంతాలలో నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటీవల రాజమహేంద్రవరం కేసులో నిందితుడిని 24 గంటల సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

జన్మభూమిలో సంక్షేమం

జన్మభూమి-మాఊరు కార్యక్రమం తొలిరోజు సంక్షేమంపై జరిగిన జన్మభూమి గ్రామసభలో చినరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం అన్ని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి మండలాన్ని బహిరంగమలవిసర్జన లేనిదిగా ప్రకటించామన్నారు. మండలంలో 2 కోట్ల 70 లక్షలతో 18 గ్రామ పంచాయతీ భవనాలను, 1కోటి 75 లక్షలతో 28 అంగన్ వాడీ భవనాలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా 8 కోట్ల 10 లక్షల వ్యయంతో 27 కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. గ్రామంలో జరుగుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల వివరాలను మండల అభివృద్ధి అధికారి వసంతమాధవి ప్రజలకు వివరించారు. గ్రామసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చదివి వినిపించి, అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో దివిలి గ్రామ సర్పంచ్ కొత్తం వెంకట శ్రీనివాసరావు(కోటి), వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యాలరాజబ్బాయి, ఎంపీపీ గుడాల రమేష్, జడ్పిటిసి పి.శివనాగరాజు,రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు, తహసీల్దార్ జి.వరహలయ్య ప్రత్యేకాధికార్లు,వివిధ శాఖల అధికార్లులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మండలంలో తిరుపతి గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప పాల్గొన్నారు. ఈ గ్రామంలో పలు అభిద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలకు ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ప్రారంభోత్సవాలు చేసారు. 52 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైయిన్లును ప్రారంభించారు. 15 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. 7 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడీ భవనానికి శంకుస్థాపన చేసారు. 7 లక్షలతో అదే గ్రామంలో నిర్మించిన అంగన్ వాడీ భవనాన్ని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ప్రారంభించారు. తిరుపతి గ్రామ సర్పంచ్ పి.కష్టమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివిలి, తిరుపతి గ్రామాలలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలలో కళాజాతలు నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.

తాడేపల్లిగూడెంని నెంబర్‌వన్‌గా చేస్తా

దేవాదాయ శాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు

ఏలూరు మనం న్యూస్ బ్యూరో : రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ స్థానిక 2వ డివిజన్‌లో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాడేపల్లిగూడెంను రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. పట్టణాన్ని సుందరంగా తయారుచేస్తామన్నారు. విమానా శ్రయ భూముల్లో గత ముప్పయి నలభై సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నవారి ఇళ్లను రెగ్యులరైజ్ చేసి అర్హులైన వారందరికీ వారు కట్టిన విద్యుత్తు బిల్లులు, తదితర ఆధారాలతో ఇళ్లపట్టాలు మంజూరుచేస్తామని మంత్రి మాణిక్యాలరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిజాయితీ, నిక్కచ్చిగా ప్రభుత్వ యంత్రాంగంతో పనిచేయించి ప్రజలకు అవినీతి రహిత పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కుటుంబవికాసం క్రింద మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. క్రొత్తగా ఏర్పడిన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామాలు, పట్టణాల్లో 1700 కిలోమీటర్ల సిసి రోడ్లు, 350 కిలోమీటర్లు అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ పనులు పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లి రమావతి, యెగ్గిన నాగబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఈతకోట తాతాజీ, ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమిషనరు బ్రహ్మజీ, స్థానిక నాయకులు మేడపాటి చల్లారెడ్డి, కోట రాంబాబు, కర్రి ప్రభాకర్ బాలాజీ, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖాధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికీ నెలకు కనీసం 10వేల ఆదాయం కల్పించడమే ధ్యేయంగా సియం చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు చెప్పారు. మంగళవారం తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామంలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సామాజిక, నీటి, ఆహార, ఆరోగ్యభద్రత కల్పిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు, పెన్షన్లు, సామాజిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయంగా జన్మభూమి మాఊరు మంచి పరిష్కారవేదికగా పనిచేస్తున్నదన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పారదర్శకమైన, అవినీతిరహిత పాలనను ప్రజలకు అందించాలన్నదే సియం చంద్రబాబు సంకల్పమన్నారు. సంక్రాంతి పండుగకు చంద్రన్న సంక్రాంతికానుక క్రింద ఆరురకాల సరుకులు ఉచితంగా అందిస్తున్నామన్నారు. నందమూరు గ్రామంలో 61 మందికి చంద్రన్న సంక్రాంతి కానుకలను ఈ సందర్భంగా మంత్రి పంపిణీ చేసారు. కౌలు రైతులకు బ్యాంకు ఋణాలిచ్చి ఆదుకోవాలని బ్యాంకర్లును కోరారు. ఈ సందర్భంగా లక్షా 70 వేల విలువైన పొలంసాగుచేసుకునే మినీ ట్రాక్టర్స్‌ను 50 వేల రూపాయల సబ్సిడీతో రెండు ట్రాక్టర్లను మంత్రి మాణిక్యాలరావు రైతులకు అందజేసారు. 33 మంది మహిళా గ్రూపులకు 11 క్షల 58 వేల రూపాయల ఋణ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసారు. వివిధ కార్పోరేషన్‌లు ద్వారా కాపు, ఎస్‌సి, బిసి, క్రిష్టియన్, ముస్లింలకు 32 లక్షలరూపాయల సబ్సిడీతోకూడిన ఋణాలను 53 మందికి అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ, గ్రామసర్పంచ్ కోనేటి దానయ్య, తహశీల్దారు పి. నాగమణి, ఆర్అండ్‌బి ఇఇ ఏడుకొండలు, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ యు. శ్రీనివాస్, వెలుగు ఎపియం ఇ.శ్రీనివాస్ బాబు, గృహనిర్మాణసంస్థ ఏఇ రాంబాబు, ఉద్యాన శాఖ ఏఇ సుధీర్‌బాబు, బిజెపి నాయకులు పోతుల అన్నవరం, ఈతకోట తాతాజీ, యెగ్గిన నాగబాబు, సిఐ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసూన

కాట్రేనికోన, జనవరి 2, మనం న్యూస్ : కాట్రేనికోన : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలతో ప్రతీ ఒక్కరూ అభివృద్ధి చెంది అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జన్మభూమి మాఊరు మండల ప్రత్యేక అధికారి జి. ప్రసూన అన్నారు. ఈ మేరకు 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసమేథ్యం, పల్లంకుర్రు పంచాయితీల పరిధిలో సర్పంచ్‌లు యస్. సూర్యనారాయణ, ఐ. అమ్మాజి రాంబాబుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రసూన, జెడ్.పి.టి.సి. నాగిడి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసూన మాట్లాడుతూ సంక్షేమంసంతృప్తి అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలంతా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుంటే పేదలకు చాలా సమస్యలు తీరతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లను ప్రతీ ఇంటికీ నిర్మించుకోవాలన్నారు. ఏమైన సమస్యలు ఉంటే వెంటనే సభలలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. జన్మభూమి సభలను ప్రజలంతా ఉపయోగించుకోవాలన్నారు. జెడ్.పి.టి.సి. సభ్యులు నాగిడి మాట్లాడుతూ తెదేపా హయంలోనే ప్రజలంతా సుఖ సంతోషాలతోనే ఉండాలని పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 40 రేషన్ కార్డులను రెండు పంచాయితీలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.వో. ఎన్. రమేష్, ఎం.పి.డి.వో. డి. రాంబాబు, ఎం.ఇ.వో. సత్యప్రసాద్, నీటిసంఘం అధ్యక్షులు విత్తనాల నాగ శ్రీనివాసరావు (బుజ్జి), డి.సి. ఆకాశం శ్రీనివాస్, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, తానింకి శ్రీను, పాకలపాటి రవీన్, బొక్కా చిన్న, గుత్తుల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన నిరసిస్తూ మానవహారం



తాళ్ళపూడి మనం న్యూస్ : రాష్ట్ర పభుత్వం చేపట్టిన ''ఆత్మగౌరవదీక్ష''కు మద్దతుగా తాళ్ళపూడి శ్రీవిజేత హై స్కూల్ విద్యార్థులు మంగళవారం నాడు మానవహారం ఏర్పాటు చేసి సంఘీభావం తెలిపారు. బహిరంగ మలవిసర్జన ద్వారా గ్రామాలు ఏవిధంగా అపరిశుభ్రంగా మారుతున్నాయి విద్యార్థులకు కరెస్పాండంట్ విజయలక్ష్మి తెలియచేసారు. విద్యార్థులందరు బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆత్మగౌరవ దీక్ష నినాదాన్ని ప్రజలలోకి తీసుకువెళతామని విద్యార్థులు తెలిపారు. కరెస్పాండంట్ మాట్లాడుతూ విద్యార్థులు మరియు స్కూల్ సిబ్బంది బహిరంగ మలవిసర్జన కు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు.కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శేఖర్, ప్రధానోపాధ్యాయులు ప్రమోద్, ఉపాధ్యాయులు మురళి, దుర్గారావు, ఉష తదితరులు పాల్గొన్నారు.

జూదాలకు యువత దూరంగా ఉండాలి

తాళ్ళపూడి మనం న్యూస్ : పండుగ సరదా పేరుతో పేకాటలు, కోడిపందాలు నిర్వహించినా, ఆడినా, వాటిని ప్రోత్సహించినా పోలీస్ కేసులు నమోదుచేస్తామని తాళ్ళపూడి ఎస్.ఐ అశోక్ కుమార్ ప్రజలకు హెచ్చరించారు. జన్మభూమి -మన ఊరు కార్యక్రమంలో భాగంగా తాడిపూడి వచ్చిన ఎస్.ఐ మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనూ చట్టవ్యతిరేకమైన ఈ కార్యక్రమాలను నిర్వహించిన, ప్రోత్సహించడం జరిగినా చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జూదాలకు పాల్పడితే తరువాత జీవితం దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు వైపు జీవితం వెళుతుందని కాబట్టి యువత వీటికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన ను గమనించాలని కోరారు. పండుగ సరదాకు ప్రజలు వేరే కార్యక్రమాలను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు.

నీరందక ఎండుతున్న నారుమడులు

- **లబోదిబోమంటున్న రైతులు**
- **పట్టించుకోని అధికారులు**



గొల్లప్రోలు, మనం న్యూస్: పట్టణ శివారు ప్రాంతాల రైతులు పంట భూములలో వరి నారు మడులకు సాగునీరు అందక వరి నారుమండులు బీటలు వారుతున్నాయి అని కొత్తకాలువ ప్రాంతం రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు పరిసర ప్రాంతాల రైతులు సాగునీరు కోసం నానా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సంబంధిత శాఖల అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకునేవారు లేరు అని రైతులు వాపోతున్నారు. నీరు సక్రమంగా విడుదల చేస్తే వారం రోజుల్లో వరినాట్లు వేసుకోవలస్సిన అన్నదాతలు సాగునీరు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు అని అన్నారు. ఇలా ఉంటే రానున్నది వేసవికాలం అలాగే రైతులకు దాల్వా వరిసాగుకు నీరు పుష్కలంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దాళ్వా వరిసాగుకు నీరు అందకపోవడం వలన వరిసాగులో రైతుకు దిగుబడులు కోల్పోతారు అని అన్నదాతలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పెద్దలు, సమావేశాలలో ఇది రైతు ప్రభుత్వం టిడిపి అంటేనే రైతులు రాజ్యం అంటూ రైతులు గొంతు నులిమేస్తున్నారు అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో అధికారులు, రైతులను చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. దీనిపై అపర భగీరధుడు పేదల ఆశజ్యోతి అయిన పిఠాపురం ఎమ్మెల్యే వర్మ శుద్ధగడ కాల్వ సమీప ప్రాంతాల రైతులు ఇబ్బందులపై దృష్టి చారించి రైతులకు దాళ్వాసాగుకు నీరు సక్రమంగా అందేవిధంగా ప్రణాళికలు అమలు జరిపేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేడు దుద్దుకూరులో జన్మభూమి

దేవరపల్లి, మనం న్యూస్: బుధవారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు దుద్దుకూరు కార్యక్రమం జరుగుతుందని టిడిపి దేవరపల్లి మండల కార్యదరిశ కె రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్మిక శాఖామంత్రి పితాని సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు.

కూనవరం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 5వ విడత జన్మభూమి-మన ఊరు కార్యక్రమాలు జనవరి 3నుండి ఆయా గ్రామ పంచాయతీల ప్రజా సమస్యల పరిష్కారం కోసం 2018 జనవరి 3తేది నుండి 10వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని 16 పంచాయతీల పరిధిలో గల గ్రామాలలో జన్మ భూమి - మన ఊరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

సాదా సీదాగా జన్మభూమి - మాఊరు

వి.ఆర్.పురం, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బాగంగా మంగళవారం కుందులూరు,ములకనపల్లి గ్రామపం చాయతీలలో సాదాసీదాగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్ర మంలో భాగంగా మండలంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు,వృద్దాప్య,వితంతు పించనులు అందించారు. మండలంలోని అన్ని శాఖలనుండి అధికారులు ప్రలజనుండి అనేక వినతులు స్వీకరించారు. ఋణ మాఫీ చేస్తున్నామంటున్న ప్రభుత్వం ఇంతవరకూ ఋణమాఫీ కి సంబందించిన పత్రాలు ఋణగ్రస్తులకు అందలేదని,ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు సక్రమంగా అన్ని పాఠశాలలకు అందలేదని,కుందులూరు టేకులూరు మార్గానికి అటవీశాఖ నుండి అనుమతులు త్వరాగా తెప్పించి రోడ్డు వేయాలని అధికారులను కోరారు. తాహశీల్దార్ జి.వి.యస్. ప్రసాద్, యం.పి.డి.ఒ కె రామలింగేశ్వరరావు, జడ్పీటీసీ ముత్యాల కుసుమాంభ, ఎంపీపీ కారం సిరమయ్య,యం.పి.టి.సి కుంజా అర్జమ్మ,యం.పి.టి.సి గూటాల శ్రీనివాసరావు, సర్పంచి రవ్వ సునీత,సర్పంచి తెల్లం కన్నమ్మ,సోయం. చిన్నబాబు, బొప్పెన.కిరణ్, వడ్లాది.రమేష్, తుర్రం.బాబూరావు, పంకు. సత్తిబాబు, గండిపూడి. లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్తిబాబు, నాల్లారపు.భారతి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో మరింత భద్రత



దేవరపల్లి, మనం న్యూస్: మసీదులు, ప్రార్ధనాస్థలాలో సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల భక్తులకు మరింత భద్రత చేకూరుతుందని దేవరపల్లి ఎస్ఐ పి వాసు తెలిపారు. మంగళవారం మండలంలోని ఆధ్యాత్మిక కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ 2013 ప్రకారం 100 మందికి పైబడి సందర్శించే ప్రదేశాలు, మసీదులు, ప్రార్ధనా మందిరాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు, షాపులలో తప్పనిసరిగా సిసి కెమేరాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. తద్వారా నేర నివారణతో పాటు సందర్భకులకు భద్రత కల్పించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మసీదుల సంబంధించిన నిర్వాహకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అందిరినీ భాగస్వాములను చేస్తాం



పెదకాపవరం సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శివ

కూనవరం, మనం న్యూస్ : అభివృద్ధి సంక్షేమంలో ప్రతీ ఒక్కరినీ భాగస్వాములను చేయాలన్నదే జన్మభూమి – మావూరు లక్ష్యమని ఉండి ఎమ్మెల్యే కలువపూడి శివ అన్నారు. మంగళవారం పెదకాపవరం, చినకాపవరం గ్రామాలలో జన్మభూమి కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామన్నారు. 24 గంటల విద్యుత్ ప్రతీ ఒక్కరికి ఇంటిస్థలం, శ్మశానాల అభివృద్ధి, గ్రామాల్లో రహదారులు నిర్మాణం, ప్రతీ ఇంటికి కుళాయి ఇలా ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అన్నసమారాధనలు నిర్వహించారు. కొత్తరేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేసారు. ఆయా కార్యక్రమాల్లో ఎఎంసి ఛైర్మన్ మోటుపల్లి ప్రసాద్, మన్నె లలితాదేవి, తోట ఏడుకొండలు, దారపురెడ్డి కనకయ్య, లంబాడి మురళీవెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విలీన మండలాల్లో విద్య హక్కు చట్టం ఉన్నట్టా? లేనట్టా?

కూనవరం, మనం న్యూస్ : విలీన మండలాల్లో పేరుకే పాఠశాలలు నడుస్తున్న అందులో సౌకర్యాలు లేక సమస్యల వడిలో విద్యార్థులు సతమతం అవుతున్నారు. మండల కేంద్రంలోని రేపాక బాలుర ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని పిల్లలు ఆడుకోవడానికి విశాలమైన ఆట స్థలం లేక పాఠశాల వాతావరణం జైలు గదిని తలపిస్తుంది. క్రీడారంగంలో విద్యార్థులు ప్రతిభను చాటే ఈ రోజులలో ఆటలు ఆడటానికి ప్రశాంతంగా పిల్లలు తిరగడానికి కూడా స్థలంలేని పాఠశాలలు తలపించడం నిజంగా మన విద్యార్థుల దురదృష్టకరం. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలి పాఠశాల వాతావరణం విశాలంగా ఆహ్లాదకరంగా వుండాలి. పిల్లలకు ఆట స్థలం పుస్తకాలు వంటి వసతులు కల్పించాలి అని చెప్పున్నా విద్యా హక్కు చట్టం వున్నట్టా? లేనట్టా అంటూ విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 143 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మొత్తం ఉపాధ్యాయులు 14 మంది వున్నారు. మాకు కావాల్సిన లైబ్రరీ ప్రయోగశాలలు వుండి ఆటలు ఆడుకోవడానికి విశాలమైన ఆట స్థలం లేకపోవడం ఒక సమస్యగా వుంది. ఈ కారణం వల్ల విద్యార్థులకు క్రీడారంగంపై వున్న ఆసక్తి సన్నగిల్లి ఈ పాఠశాల నుండి చాలామంది విద్యార్థులు విఆర్‌పురం మండలం సున్నవారిగూడెం ఆశ్రమ పాఠశాలలో చదవడానికి వెళ్తున్నారని ఉపాధ్యాయులు తెలియచేసారు. చాలామంది డ్రాప్ అవుట్ అవుతున్నారు. ఇది ఇలా వుంటే పాఠశాలలో 10 మరుగుదొడ్లు వున్నాయి కాని స్నానం చేయడానికి బాత్‌రూంలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతూ బహిర్గత స్నానాలు చేస్తున్నాము అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి కారణాలును అధికారులు ప్రభుత్వం గుర్తించకపోవడంతో విద్యార్థులు డ్రాప్ అవుట్ జరుగుతుంది విద్యార్థుల కోసం ప్రభుత్వం రూపొందించిన చట్టాలు ఏమవుతున్నాయో తెలియడం లేదు కనీసం విద్యార్థుల చట్టాలును అమలుచేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందో అర్థం కావడం లేదు అని తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. తమ పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం కనీసం వసతులు కల్పించడంలో విఫలమవడంతో వారు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వైసీపీ రచ్చబండ



పితాని సమక్షంలో వైకాపాలో చేరుతున్న గ్రామస్తులు.

కాట్రేనికోన, జనవరి 2, మనం న్యూస్: కాట్రేనికోన మండలం, అడవిపేట గ్రామంలో ఎమ్.పి.టి.సి. నీలం సుజాతా బాలయోగి ఆధ్వర్యంలో పల్లెనిద్ర రచ్చబండ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కో ఆర్డినేటర్ పితాని బాలకృష్ణ సమక్షంలో పలువురు గ్రామస్తులు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అడవిపేట గ్రామానికి విచ్చేసిన పితానికి మహిళలు మంగళ హారతి ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలోనూ రచ్చబండ పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనేందు రచ్చబండ పల్లెనిద్ర కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా వినతులు స్వీకరిస్తున్నామని, వైకాపా అధికారంలోకి రాగానే వినతుల ద్వారా అందిన సమస్యలను పరిష్కరిస్తామని పితాని అన్నారు. అదే విధంగా గ్రామాలలో నెలకొన్నటువంటి సమస్యలు అనేకం తమ దృష్టికి వస్తున్నాయని తాత్కాలికంగా పరిష్కారం అయ్యేవాటిని పరిష్కరిస్తున్నామన్నారు. మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు రచ్చబండ పల్లెనిద్ర కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. మంగళవారం అడవిపేట గ్రామం అంతా పర్యటించిన పితాని, కార్యకర్తలతో స్థానికంగా ఉన్నటువంటి కమ్యూనిటి భవనంనందు పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. ఆకాశం సత్యనారాయణమూర్తి (బాబు), పాలెపు ధర్మారావు, అంగాని నరసింహమూర్తి, పలుప్రోలు శ్రీను, కముజు సర్వేష్, డీలీ శ్రీను, పిల్లి గోపి, దంగేటి మంగారావు, పలువురు గ్రామస్తులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్‌ఎంసి ప్రమాదకరం

సబ్‌కలెక్టర్‌కు వైద్యుల వినతిపత్రం



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెల్పుతున్న వైద్యులు

రాజమహేంద్రవరం, జనవరి 2, మనం ప్రతినిధి: కొత్తగా తీసుకొస్తున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్.ఎం.సి)తో ప్రమాదాలు పొంచి ఉన్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఎన్.ఎం.సి.ని తీవ్రంగా నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాజమండ్రి ఐ.ఎం.ఎ. బ్రాంచి ఆధ్వర్యంలో వైద్యులు మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు కర్రి రామారెడ్డి మాట్లాడుతూ ఆయా రంగాలను పర్యవేక్షించడానికి స్వతంత్ర సంస్థలు ఉన్నాయని,అలాగే వైద్యులకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎం సి ఐ) ఉందని, అయితే ఇందులో కొంత అవినీతి జరుగుతోందన్న సాకుతో, వైద్యులను ఇరకాటంలో పెట్టేవిధంగా ఎన్.ఎం.సి. పేరిట కమిషన్ తీసుకురావాలని చూడడం దారుణమని పేర్కొన్నారు. ఇంటికి చెద పడితే దాన్ని తొలగించకుండా, ఏకంగా ఇంటినే తొలగించిన చందంగా ఈ వ్యవహారం ఉందన్నారు.ఎం.సి.ఐ.లో పాతిక మంది సభ్యులుంటే అందులో ఇంచుమించు అందరూ వైద్య రంగానికి చెందినవాళ్ళే ఉంటారని, అయితే కొత్తగా తెస్తున్న కమిషన్ వలన కేవలం 20శాతం మందే వైద్యులుంటారని,అప్పుడు వైద్యరంగాన్ని వేరే వ్యక్తులు శాసిస్తారని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అంతేకాకుండా మియోపతి, ఆయుర్వేదం చదువుకున్నవాళ్ళు సైతం ఆరుమాసాలు ట్రైనింగ్ ఇచ్చి ఎం.బి.బి.ఎస్. వైద్యులుగా గుర్తించాలన్న ప్రతిపాదన ఇందులో ఉందన్నారు. తాము ఇతర వైద్య వ త్తులకు ఎంతమాత్రం వ్యతిరేకం కాదని,అయితే కష్టపడి ఎం.బి.బి.ఎస్. చదివిన వైద్యులతో సమానంగా మిగిలినవారిని ఎలా గుర్తిస్తారని ఆయన ప్రశ్నించారు. సరిపడా వైద్యులు లేరన్న ఉద్దేశ్యంతో ఇలా చేయడం తగదన్నారు. జడ్జీలు తక్కువగా ఉన్నారన్న సాకుతో గుమస్తాలకు శిక్షణ ఇచ్చి, జడ్జీలుగా నియమిస్తే ఎలా ఉంటుందో ఇదీ అంతేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరి వైద్య వ త్తి వారు చేసుకునేలా ఉండాలన్నారు. ఈ కమిషన్ వలన ప్రయివేట్ మెడికల్ కాలేజీలను విస్త తంగా అనుమతించి,అందులో 60శాతం సీట్లను వారిష్టం వచ్చినట్లు భర్తీ చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. దీనివలన అవినీతి మరింత పెరుగుతుందన్నారు. అలాగే చైనా, తదితర దేశాల్లో ఏదో మెడికల్ డిగ్రీ చదివేసి,అక్కడ వైద్యునిగా నమోదై, ఆతర్వాత ఈదేశానికి వచ్చి యధేచేగా ప్రాక్టీసు చేసుకోవచ్చనే విధంగా బిల్లులో పొందుపరిచారని ఆయన విచారం వ్యక్తంచేశారు. ఐ.ఎం.ఎ. నగర అధ్యక్షులు డాక్టర్ వేలూరి రామచంద్ర, కార్యదర్శి డాక్టర్ వైఎస్ గురుప్రసాద్,కోశాధికారి డాక్టర్ గంపా వీరభద్ర స్వామి, డాక్టర్ కర్రి రామారెడ్డి,డాక్టర్ పి. కేశవస్వామి, డాక్టర్ మొవ్వా రాధాక ష?మూర్తి,డాక్టర్ అగస్త్యరాజు శ్రీనివాసరాజు, డాక్టర్ చక్కా మార్కండేయులు, డాక్టర్ వాసిరెడ్డి శాంతారాం,డాక్టర్ విజయకుమార్,డాక్టర్ వట్టి గంగా కిషోర్,డాక్టర్ బిక్కిన రామమనోహర్, డాక్టర్ అనసూరి పద్మలత,డాక్టర్ వాసిరెడ్డి బిందు,డాక్టర్ కవికొండల శ్రీనివాస్,డాక్టర్ టి. పెరుమాళ్ళు, డాక్టర్ బలభద్ర వెంకట్రాజు, డాక్టర్ సజ్జా పద్మ, డాక్టర్ దాట్ల బాస్కరరాజు,డాక్టర్ కస్తూరి శర్మ, డాక్ట దీప్తి,డాక్టర్ బి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. ఎన్.ఎం.సి. కి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలిచ్చారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ సంఘీభావం తెలిపారు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ సంఘీభావం తెల్పుతూ కొత్తగా తీసుకొచ్చే ఎన్.ఎం.సి. లో కొన్ని లోపాలున్నాయని, వీటిని ప్రధాని మోడీ ద ష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు.

ఫెన్సింగ్ వంటి వినూత్న క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి



పెనుగొండ మనం న్యూస్ జనవరి 2

ప్రభుత్వం సాధారణ క్రీడలతో పాటు ఫన్సింగ్ వంటి వినూత్న క్రీడలను కూడా ప్రోత్సహించాలని పెనుగొండ ఎస్‌వికెపి డా|| కెయస్‌రాజు ఆర్ట్స్ సైన్స్ కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ డా|| కలిదిండి రామచంద్రరాజు అన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఫెన్సింగ్ జట్టు ఎంపిక ప్రక్రియ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ప్రిన్సిపాల్ డా|| యన్. సూర్యనారాయణరాజు అధ్యక్షతవహించగా ఎంపిక ప్రక్రియ ముగింపు సమావేశానికి డా|| కె. రామచంద్రరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వినూత్నంగా సమర్ధవంతగా ప్రణాళికలు రూపొందించడం వలన పాలకవర్గం, ప్రిన్సిపాల్ సహకారంతో విపత్తుల నిర్వహణపై 2 రోజుల శిక్షణ శిబిరం, యువమహోత్సవం, ఈ రోజు ఫెన్సింగ్ జట్టు ఎంపిక సజావుగా విజయవంతంగా నిర్వహించగలిగామని ఆయన తెలిపారు. ఫెన్సింగ్ జట్టుకు మొత్తం 42 మంది హాజరుకాగా 8 మందిని ఎంపిక చేసామని పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎంపిక బోర్డు మెంబరు కె. అమ్మనచౌదరి తెలిపారు. డి. సాయికృష్ణ, యన్. సుధీర్‌కుమార్, కె. సతీష్‌చంద్రారెడ్డి, బి. అశోక్, యు. నిఖిల్, వై. సాయిదీలీప్‌కుమార్, డి. హావిలనిస్సీ, పి. లక్ష్మీ ఫెన్సింగ్ క్రీడాకారులు విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపిక అయ్యారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. బాపిరెడ్డి వివరించారు.

ప్రజా సమస్యలు పరిష్కానికే జన్మభూమి

జన్మభూమిలో నేరుగా ఎమ్మెల్యేతో సమస్యలు చెప్పుకున్న స్థానికులు

ఏలేశ్వరం, మనం న్యూస్: ప్రజల సమస్యలు పరిస్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తోందని నియోజకవర్గ ప్రత్యేక అధికారిని జ్యోతి అన్నారు. మంగళవారం ఏలేశ్వరం నగర పంచాయతీ 1వ వార్డు, 20వ వార్డు లలో మండలంలోని మర్రివీడు గ్రామంలో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సుబ్బారావు ముఖ్య అతిదిగా విచ్చేసారు. జన్మభూమి కార్యక్రమంను జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందరేంగా జ్యోతి మాట్లాడుతూ పింఛన్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. ఈసందరేంగా ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోనూ, వార్డుల్లోను కొత్త రేషన్ కార్డులు వచ్చయన్నారు. అలాగే వికలాంగులుగా ఉన్నవారు, వితంతువులు , వ ద్దులు ఎవరన్న పింఛన్లు రాకపోతే మీ దగ్గరలోని సర్పంచ్, వార్డు కౌన్సిలర్ లకు జీరాక్స్ కాపీస్



అండచెయ్యాలన్నారు. అనంతరం పట్టణంలోని 1,20 వార్డుల్లో మంజూరు అయిన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందచేశారు. అలాగే చంద్రన్న కానుకగా సంక్రాంతి పండుగకు ఇచ్చే కానుకలను ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ ఛైర్మన్ పైల సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ అధికారిణి జ్యోతి చేతుల మీదగా లబ్ధిదారులకు అందచేశారు. జన్మభూమి కార్యక్రమానికి విచేసిన మహిళలు రేషన్ డిపోలో గత కొన్ని నెలలుగా కిరోసిన్, చక్కెర ఇవ్వడం లేదని



ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. చంద్రబాబు ద ష్టికి తీసుకువెళ్లి త్వరలోనే డిపోల్లో కిరోసిన్ ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు , టీడీపీ మండల కన్వీనర్ గొల్లపల్లి బుజ్జి, వార్డు కౌన్సిలర్ లు ముత్యాల నారాయణ, సుంకర రాంబాబు, భజంతుల మణి, వాడపల్లి శ్రీను, కడిమెసేట్టి వాసు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మలకల వేణు, కొప్పాడ రమేష్, భజంతుల నాగేశ్వరరావు, మండల తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యలు వెల్లువ



జన్మభూమిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపిపి

రౌతులపూడి, జనవరి 2, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన జన్మభూమిలో సమస్యలు వెల్లువ వుతున్నాయి. రౌతులపూడి మండలం దిగువశి వాడ,గంగవరం గ్రామాల్లో మంగళవారం స్దానిక సర్పంచ్ అధ్యక్షన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో సమస్యలతో మారుమ్రోగిం ది.మం డలంలో రెవెన్యూ వెలుగు శాఖలపై పనితీరు బాగోలేదం టూ ప్రజలనుంచి నిరసనలు వెల్లు వెత్తాయి.జన్మభూమి ప్రతిజ్ఞ, సందేసాన్ని ముందుగా చదివి వినిపించారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్షదోరని అవలంబి స్తున్నారని ప్రజలు ఆరోపించారు. సమస్యలు ఉన్నట్లుఅయితే తమ దృష్టకి తీసుకువచ్చిన ఎడల పరిష్కారానికి కృషి చేస్తామని తహశిల్దార్ సావిత్రి తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్పిపి సూర్యబాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పధకాలు అమల్లో అధికారులు నిర్లక్షదోరని అవలంబిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయన హెచ్చరించారు .ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కారం చేయడం కొరకే రాష్ట్ర మ్యుమంత్రి చంద్ర బాబు నాయుడు జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారన్నారు.ప్రజల వద్దకే వెల్లి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నా రు.రాజకియ్యాలకు అతీతంగా ప్రభుత్వ పధకాలను అర్హులకే అందించడం జరుగుతుంద న్నారు .ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ పౌష్టిక ఆహర స్టాల్‌ల ను విశేషంగా ఆకట్టుకుంది. సభ అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు,పంపిణీ చేసారు.ఈ జన్మభూమిలో రెండు గ్రామాల్లో పించనులు, విద్యుత్,రోడ్లు,త్రాగునీటి సమస్య లపై ప్రజలు నిలదీసారు.ఈకార్యక్రమంలో రౌతులపూడి జన్మభూ మి ప్రత్యేక అధికారి ఎమ్.శ్రీనువాసు,ఈఓపిఆర్‌డి రామకృష్ణ,వైస్ ఎమ్‌పిపి బి.రాజబాబు,జెడ్‌పిటిసి చెన్నాడ సత్తిబాబు,ఆయా శాఖా అధికారులు తదితరులు పాల్గోన్నారు.

ఈనెల 5న కారెం శివాజీ పర్యటన

ఏలూరు మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ ఈనెల 5వతేదీశుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు రాజమండ్రినుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి సాయంత్రం 5 గంటలకు ద్వార కాతిరుమల మండలం కోడిగూడెం గ్రామం చేరుకుని ప్రైవేట్ ఫంక్షను కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు కోడిగూడెం గ్రామం నుండి బయలుదేరి రాత్రి 9.30 గంటలకు మాగం గ్రామం చేరుకుని రాత్రి బసచేస్తారు. ఈనెల 6వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు మాగం గ్రామం నుండి బయలుదేరి తూర్పుగోదావరి జిల్లా పర్యటన నిమిత్తం వెళతారు. తిరిగి ఈనెల 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు మాగం గ్రామం నుండి బయలుదేరి మధ్యాహ్నం 3 గంటలకు పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం చేరుకుంటారు. జంగారెడ్డిగూడెంలో భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4 గంటలకు జంగారెడ్డిగూడెంలో యానాదుల మహాసభకు హాజరవుతారు. సాయంత్రం సాయంత్రం 6 గంంటలకు జంగారెడ్డిగూడెం నుండి రోడ్డు మార్గాన బయలు దేరి రాత్రి 9 గంటలకు విజయవాడ వెళతారు.

ప్రజాసంకల్పయాత్ర 50రోజులు పూర్తి

పాదయాత్రలో రాజన్న తనయుడికి అడుగడుగునా బ్రహ్మరథం.

ఏలేశ్వరం,మనం న్యూస్: ప్రజాసంకల్పయాత్ర పేరుతో వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టిన పాదయాత్ర 50వరోజు పూర్తవడంతో వైఎస్సార్సీపీ శ్రేణుల్లో సంబరాలు. ఏలేశ్వరంలో మండలంలోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య ఆధ్వర్యంలో జగన్ పాదయాత్ర 50 రోజులు పూర్తికావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేసారు. బాలాజీ చౌక్ సెంటర్లో దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈసందరేంగా అలమండ చలమయ్య మాట్లాడుతూ మా నాయకుడు చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర మంగళవారం చిత్తూరు జిల్లా మదనపల్లి మండలంలో 50రోజులు పూర్తి అయ్యిందని, పాదయాత్రలో రాజన్న తనయుడికి అడుగాడుగా నీరాజనాలతో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మార్గం మధ్యలో రైతులను, ఉద్యోగస్తులు, వ ద్దులను, విద్యార్థులను ఆప్యాయ ంగా పలకరిస్తూ వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకుంటూన్నారని అన్నారు. అలాగే మండల కన్వీనర్ కాశపు నూకపతిరావు మాట్లాడుతూ అన్నవస్తున్నాడు పేరుతో నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టారని డ్వాక్రా మహిళల కోసం వడ్డీలేని రుణాలు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు స్కాలర్ షిప్పు ఇలా ఎన్నో మరెన్నో కార్యక్రమాలు ప్రజలను ద ష్టిలో పెట్టుకొని నవరత్నాలు ప్రవేశపెట్టేరన్నారు. ఈకార్యక్రమలో సామంతుల సూర్యకుమార్, శ్రీధర్, సూరిబాబు, కర్రోతు గాంధీ, యోహాను, వాగు బలరాం, సఖిరెడ్డి బుజ్జి, రాంబాబు, బ్రహ్మానందం రావు, ప్రసాద్, మరియు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మభూమిలో వివాదం



జన్మభూమిలో మాట్లాడుతున్న తహసీల్దార్

కోటనందూరు, జనవరి 2, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఒక్కటైన జన్మభూమి మండలంలో ఈ రోజు ఉదయం భీమవరపుకోట మరియు యెస్.ఆర్.పేట గ్రామాలలో,మధ్యానం బిళ్ళనందూరు , ఇందుగబిల్లి గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ అద్యక్షత వహించారు.మధ్యాహ్న కార్యక్రమంలో ప్రజలనుండి కొంత వ్యతిరేకత ఎదురైంది. బిళ్ళనందూరు గ్రామంలో కొంతమంది పాత పెన్షన్దారుల పేర్లు తొలగించడం, గత జన్మభూమిలో పెన్షన్ కోసం అర్జీ చేసుకున్నా ఇంతవరకు రాకపోవడం పై గొడవ జరగగా స్టానిక పోలీసు సిబ్బంది వారిని సముదాయించి కార్యక్రమాన్ని జరిపించడం కొసమెరుపు అయింది. ఈ నాలుగు గ్రామాల పరిదిలో సుమారు వందకు పైగా పెన్షన్ల కోసం, అరవైకి పైగా గ హనిర్మాణాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది

ఘనంగా నూతన సంవత్సర వేడుక

తణుకు మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మురిక వాడల్లో నివాసం ఉంటున్న నిరుపేదల సమక్షంలో ఉందుర్తిపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రముఖ న్యాయవాది కలిదిండి పద్మావతి మాట్లాడుతూ నిరుపేదల మధ్య నూతన సంవత్సర వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉందుర్తి పాల్ ఫౌండేషన్ చేస్తున్న సేవల పట్ల తన సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మన్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పేదల ప్రజల సంక్షేమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామన్నారు. సమాజంలో చాలా మంది నిరుపేదలు ఆకలితో అలమటిస్తున్నారని, తమ ఫౌండేషన్ ద్వారా వీరికి అన్ని విధాలా సాయం అందించేందుకు కృషి



నిరుపేదల సమక్షంలో నూతన సంవత్సర వేడుక

చేస్తున్నామన్నారు. అందుకోసం సహకరిస్తున్న పలువురి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విప్పర్తి వంశీ, ఉందుర్తి పద్మారావు, జిన్నూరి ప్రతాప్, సిర్రా రాజు, గెడ్డం రాజ్‌కుమార్, విప్పర్తి తారా, నేకూరి తరుణ్, పెద్ద వంశీ, జోహన్నస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

ఆకివీడు, మనం న్యూస్ ః పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామంలో జరిగిన 45వ సైన్సు పెయిర్ నందు ఆకివీడు విజ్ఞాన్ విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి సాధించారు. స్థిరమైన అభివృద్ధి అంశంపై విద్యార్థులు మహ్మదాసిద్ధిక్, కారుమూరి లక్ష్మీస్వరూప్, పచ్చిగోళ్ళ ఉదయ్, వాకాడ సునీల్‌కుమార్ చేసిన ప్రదర్శననుగాను ఈ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అవార్డు సాధించారు. అవార్డు సాధించిన విద్యార్థులను ఎఎంసి ఛైర్మన్ మోటుపల్లి ప్రసాద్ అభినందించారు. విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్‌వైవి సత్యానారాయణ మూర్తి, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

పేదలుకు పక్కా ఇళ్ళు



మనం ఏలూరు సిటీ : ఏలూరు నగరంలో పేదలకు 12వేల గృహాలను నిర్మించనున్నట్లు ఏలూరు శాసనసభ్యులు బడేటి కోటరామారావు (బుజ్జి) చెప్పారు. స్థానిక 50వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ పట్టణ గృహనిర్మాణం క్రింద 12వేల పేద కుటుంబాలకు ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. తద్వారా పేదప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలుస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో చెప్పిన వాగ్ధానాలతోపాటు మరెన్నో ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అమలు చేసామన్నారు. కొంతమంది 45 ఏళ్ల వయస్సు కలిగితే పెన్షన్లు ఇస్తామని చెబుతున్న మాటలు నమ్మిమోసపోవద్దని అదే పరిస్థితి కానీ వస్తే ఆకతాయిలుగా తయారై దొంగతనాలు జరిగే అవకాశం పెరుగుతుందన్నారు. గతంలో 100 పెన్షన్లు మంజూరు చేస్తే వాటిలో కేవలం 40 మంది అర్హులకే పెన్షన్ సొమ్ము చేరేదని మిగిలిన 60 శాతం ఆనాయకుల జేబులకు మళ్లేవని బుజ్జి అన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ వారు, వారి శిశువులకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక తల్లి బిడ్డ సంరక్షణా వైద్యాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకా కుండా ఎన్‌టిఆర్‌వైద్య సేవలు ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నప్పటికీ కొన్ని కారణాలతో ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన పేదలకు గత మూడున్నర సంవత్సరాల్లో ఐదు కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది నుండి అందించామన్నారు. పనేదకుటుంబాలవారు వారి ఆడపిల్లలకు వివాహం చేయలేని పరిస్థితిలో ఉండకూడదనే ఉద్ధేశ్యంతో చంద్రన్న పెళ్లికానుక క్రింద కొంత సొమ్ము అందించే కార్యక్రమాన్ని తీసుకువస్తున్నామన్నారు. ఏలూరు 50వ డివిజన్ పేదప్రజలు తమ ఇళ్లల్లో శుభాకార్యాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనువైన కళ్యాణ మండపాన్ని 40 లోల రూపాలయతో నిర్మిస్తామన్నారు. డివిజన్‌లో సమస్యలను పరిష్కరించి సమస్యల రహిత డివిజన్‌గా అభివృద్ధి పరస్తామన్నారు. అసంఘటిత కార్మిక కుటుంబాల్లో యజమాని మరణిస్తే ఆకుటుంబాన్ని ఆదుకునేందుకు చంద్రన్న భీమా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏలూరు 50వ డివిజన్‌లో మదర్ థెరిస్సా యువజన అసోసియేషన్ ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేయాలని తాను కోరగా కొంత విరాళంగా సేకరించి తనదగ్గరకు వస్తే మిగిలిన సొమ్ము ఎంతైనా తాను ఇస్తానని చెప్పానని దానిపై వారు 25 వేల రూపాయలు సేకరించగా తాను మరో 50 వేల రూపాయలు అందించి 75 వేల రూపాయలతో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసామన్నారు. ప్రతీ మంచి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అప్పుడే వాటి ఫలితాలు బాగుంటాయన్నారు. నగర మేయరు షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఒక ఉద్యమస్ఫూర్తితో రాష్ట్రాన్ని అన్నీరంగాలలో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. రాష్ట్ర విభజన జరిగి 16వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లోటుతోపాటు చిన్నాభిన్నమైన పాలనావ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో పగ్గాలు చేపట్టి రాష్ట్రాన్ని సరైన గాడిలోకి తీసుకువచ్చారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమల్లో ఎక్కడా వెనుకడుగు వేయకుండా అన్నీ కార్యక్రమాలను అమలుచేస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా సియం తీర్చిదిద్దుతున్నారన్నారు. 50వ డివిజన్‌లో 160 మంది అర్హులైన వారిని గుర్తించి వారి పేర్లను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందని వీరందరికీ ఫిబ్రవరి నెల నుండి పెన్షన్లుఅందుతాయన్నారు. ఏలూరు నగరాన్ని స్థానిక ఎమ్మెల్యే బడేటి బుజ్జి,యంపి మాగంటి బాబుల సహకారంతో స్మార్ట్ సిటీగా అభివృద్ధి పరిచేందుకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భగా ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను, చంద్రన్న భీమా బాండ్‌లను ఎమ్మెల్యే బడేటి బుజ్జి, నగర మేయరు షేక్ నూర్జహాన్‌లు అందజేసారు. ఈకార్యక్రమంలో శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు, జన్మభూమి ప్రత్యేకాధికారి కరుణకుమారి, కార్పోరేటర్ ఎల్లపు సత్యవతి, నగరపాలకసంస్థ కోఆప్షన్ మెంబరు ఎస్ఎంఆర్. పెదబాబు, డిప్యూటి మేయరు నాయుడు పోతురాజు, మాజీ డిప్యూటి మేయరులు గుడివాడ రామచంద్రకిషోర్, చోడే వెంకటరత్నం, కార్పోరేటర్లు దాకారపు రాజేశ్వరరావు, నగరపాల కసంస్థ కమిషనరు మోహనరావు, మండల తహశీల్ధారు చంద్రశేఖర్, పలువురు కార్పోరేటర్లు, అధికాం ‌ులు, తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల జాప్యంపై నిలదీసిన రైతులు

మాకు తెలియదన్న అధికారులు

మాట్లాడ లేమన్న మహిళా ప్రజా ప్రతి నిధులు

తొలి రోజే జన్మ భూమికి చుక్కెదురు

శంఖవరం,మనం న్యూస్ : శంఖవరం మండలం మండపం గ్రామంలో మంగళవారం నిర్వహించిన తొలి రోజు జన్మభూమి కార్యక్రమంలొ అధికారులకు వింతనుభవం ఎదురైంది.మొదటి రోజు సజావుగా సాగుతుందనుకున్న జన్మభూమిలో అధికారుల బృందాన్ని రైతులు తమకు యేడాది కాలంగా బిల్లులను ఎందుకు చెల్లించలేదంటూ నిలదీసారు.మాకు తెలియదని జవాబు ఇవ్వడం అధికారుల బృందం వంతైంది.గ్రామ ప్రధమ పౌరురాలు,మండపం సర్పంచ్ చాగంటి బేబి,మండల తొలి పౌరురాలు,మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బద్ది మణి సభలో మాట్లాడే సదవకాశం వచ్చినప్పటికీ తాము మాట్లాడలేమని వారి భర్తలకు మాట్లాడే అవకాశాన్ని ఇచ్చి సభికులను ఆశ్చర్య పరచారు.కార్యక్రమం యావత్తు అధికారుల ఏకపక్ష షోగా మారిన కార్యక్రమ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఉదయం 10 గంటలకు స్థానిక రచ్చబండ వద్ద సర్పంచ్ అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు.అధికారుల పేజాలకు పేజీలకొద్ది పుంకాన పుంకాల ఉపన్యాసాల తర్వాత గ్రామంలో 20162017 కాలంలో స్థానికంగా ఉన్న 45 మంది రైతులు ఉద్యాన వన శాఖ పథకంలో బాగంగా తాము పొలాల్లో మామిడి, జీడి మామిడి మొక్కలను అధికారుల అనుమతి తోనే నాటుకున్నామని వాటికి నేటికింకా బిల్లుఉ చెల్లించలేదని దేశం పార్టీకి చెందిన పోలం వెంకటరత్నం,ఎ.జోగిబాబు రైతుల తరుపున అధికార బృందాన్ని గట్టిగా నిలదీసారు.అందుకు బదులుగా ఆవిషయం తమ పరిదిలోది కాదని, తమకు తెలియదని జిలా ఉద్యాన వనశాఖ సంయుక్త సంచాలకులు గోపీకుమార్, మండల ఉపాది హామి పథకం ఎపిఓ లక్ష్మి నారాయణ,వెలుగు ఎపిఎం.శ్రీనివాస్ ఒక్కసారిగా సమాదానం ఇవ్వడంతో విషయం ఎవరి పరిధిలో ఉందనేది జన్మభూమి బృందం నిర్ధారించలేక చేతులెత్తేసింది.సమస్యను పరిస్కరించడాన్ని తాత్కలికంగా వాయిదా వేసారు.మండల ఉద్యాన వనశాఖ అధికారి శ్రీవల్లి గ్రామాల్లో రాజకీయం చేస్తున్నారని, పథకాలకు ప్రజలను దరఖాస్తు చేసుకోమని బహిరంగా చెప్పి లోపాయి కారిగా రాజికియ సిఫారసుల మేరకు లక్ష్యాలను లోపాయి కారిగా లక్ష్యాలను పూర్తి చేసేస్తున్నారని, అదేమంటే నాకు ఎమ్ఎల్ఏ తెలుసని పెళుసు సమాధాన మిస్తున్నారని తీవ్ర ఆరోపనలు చేసారు. సభలో మాట్లాడే అలవాటులేదని సర్పంచ్ సభాముఖంగా తెలపండంతో ఆమె తఫున ఆమె చిన్నాన్న, ఎమ్‌పిపి బద్ది మణి మాట్లాడక పోవడంతో ఆమెతరపున ఆమె భర్త మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావులకు అవకాశాన్ని నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ అధికార బృందం అవకాశం ఇవ్వడంతో వారు సమయాన్ని సద్విని యెగం చేసుకు న్నారు.సమావేశం 3 గంటల సమయం అంతా 7పేజీల మ్యుమంత్రి సందేశం చదవడానికి,అధికారులు ప్రభుత్వ పధకాలను ఘంటా పదంగా వివరించడానికి, నాయకుల ఊక దంపుడు ఉపన్యాసాలకే సరిపోయింది.ప్రజలకు సంబందించి ఏఒక్క సమస్యను తక్షణం పరిష్కరించలేదు.ప్రజల నుంచి కనీసం ఒక ఆర్జీని కూడా స్వీకరించలేదు.ఈ సమావేశంలో లబ్దిదారులకు కొత్త రేషన్ రేషన్ కార్డులను తాహశిల్దార్ ఎమ్.సుజాత పంపిణీ చేసారు.132 మంది విద్యార్ధులకు ఉపకార వేతనాల పత్రాలను పంపిణీ చేసారు.నోడల్ అధికారి, ఎమ్‌పిడిఓ ఎమ్.శ్రీను,జెడ్‌పిటిసి సభ్యురాలు బచ్చల గంగ, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.



రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సుజాత

చంద్రన్న సారథ్యంలో ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు





కొవ్వూరు, మనం న్యూస్ : జగ్జీవన్ పథకం ద్వారా నెలకు 75 యూనిట్ల వరకు వినియోగించు షెడ్యూల్డ్ కులముల, తెగల కుటుంబాలకు ప్రభుత్వమే విద్యుత్ చార్జీలు చెల్లిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె ఎస్ జవహర్ అన్నారు. మంగళవారం 1వ వార్డులో జరిగిన జన్మభూమి – మా వూరు కార్యక్రమంలో మంత్రి జవహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ చంద్రన్న సారధ్యంలో ప్రతీ ఇంటికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతీ పేదవారికి లబ్ధిచేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రీమెట్రిక్ ఉపకార వేతనములు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుకునే పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థిక చేయూత రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఇంటర్‌మీడియట్ నుండి పిహెచ్‌డి వరకు అన్ని కళాశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీ దివ్యాంగులకు చెందిన పేద విద్యార్థులకు చదువుల భారాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ద్వారా పూర్తిగా రాష్ట్ర ప్రభత్వమే భరిస్తోందన్నారు. విద్యార్థులకు యూనిఫాం, బెడ్డింగ్ మెటీరియల్, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, నిఘంటవులు, విద్యార్థులకు ఉచిత వైద్య సహాయం అందించడం జరుగుతోందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని, సమస్యలు త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పథకం ద్వారా 200 రూపాయల పించన్లు వెయ్యిరూపాయలు, 500 రూపాయల వికలాంగుల ఫించను 1500 రూపాయల వరకు 5 రె ట్లు పెంచిన ఘనత నారా చంద్రబాబునాయుడు వారికి చెందుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఆపలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చంద్రన్న పెళ్ళి కానుక ద్వారా షెడ్యూల్డు కులాలకు సంబంధించి, 50 వేల రూపాయలు పేద వర్గాల ప్రజలు పెళ్ళి చేసుకుంటే వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. కొవ్వూరులో బహిరంగ మల విసర్జన లేని కొవ్వూరుగా తీర్చిదిద్దామన్నారు. 1 వ వార్డులో అర్హులైన వారందరి గతంలో ఇళ్ళపట్టాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్, జె రాధారాణి, జె సుబ్బారాయచౌదరి, ఆర్‌డిఓ వై సత్యనారాయణరావు, ఎఎంసి ఛైర్మన్, వేగి చిన్నా, పాంత్రు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్, జన్మభూమి, ఎస్‌విివి సత్యనారాయణ బాబు, మునిసిపల్ కమీషనర్, టి నాగేంద్రకుమార్, మునిసిపల్ వైస్ ఛైర్మన్, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చంద్రన్న భీమా పథకం ద్వారా 6 లక్షల 23 వేల రూపాయలు చెక్కును పంపిణీ చేసారు.

నియోజకవర్గంలో చతికలపడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ

- నాయకుల పనితీరుపై అసంతృప్తిగా ఉన్న కార్యకర్తలు.
- రానున్న ఎన్నికల్లో గెలుపు కష్టమే....?
- రానున్న ఎన్నికల్లో మళ్ళీ తెలుగుదేశం గద్దెనెక్కేనా ?
- టిడిపికి పోటీగా పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ...



బుట్టాయగూడెంలోని సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ఏంపీ అభ్యర్థి నాయకులు

బుట్టాయగూడెం మనంన్యూస్ : ఒకప్పుడు నియోజకవర్గంలో పట్టున్న పార్టీ ప్రస్తుతం నీరుకారుతుంది. పార్టీ పగ్గాలు తీసుకునే నాయకులు సమర్ధవంతంగా పనిచేయకపోవటం వల్ల కిందిస్థాయి కార్యకర్తలు సైతం చేజారుతున్నారు. గత ఎన్నిక ముందు నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీకి గట్టి పట్టుండేది. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ గెలుపు ఖాయమంటు ఆ పార్టీ నాయకులు గట్టి ధీమాతో ఉండిపోయారు. పార్టీలో చేరతామని వచ్చిన వారిని చేర్చుకోకుండ కాలర్ ఎగరేయటంతో ప్రజలు ఇచ్చిన తీర్పుకి వారి ఆశలు ఆవిరైపోయాయి.పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా ఉప ఎన్నికల్లో గెలిచే సరికి మాఅంత అదృష్ట వంతులు ఎక్కడ ఉండరనుకున్నారో ఏమో గాని సాధారణ ఎన్నికల్లో గెలుస్తామని గట్టి ధీమాతో ఉండి ప్రజలు ఇచ్చిన తీర్పుతో మోహలు దిగాలుగా పెట్టుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ఆ ఎన్నికల్లో కష్టపడి పని చేసి అధికారాన్ని చేజిక్కించుకుని వైఎస్సార్ పార్టీకి దిమ్మతిరిగేల భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో వైసీపీ వేసుకున్న అంచనాలు తారామారు కావటంతో ఓటరులిస్టు పట్టుకుని ఏ మండలంలో ఎన్ని ఓట్లు వచ్చాయే లెక్కలు వేసుకునే పనిలో పడ్డారు. వైసీపీలో పార్టీ కోసం పనిచేసే కొవ్వాసి నారాయణ, సయ్యద్‌బాజీ, గుగ్గులోతు మోహనరావు లాంటి వ్యక్తులు అక్కడక్కడ ఉన్నప్పటికి కొంత మంది మాటలతో అరిచేతిలో స్వర్గం చూపించే వాళ్ళు లేకపోలేదని వైసీపి కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.. వైఎస్సార్ పార్టీ లో ప్రస్తుతం నాయకత్వం లోపించటంతో పార్టీ నుండి పలువురు నాయకులు, కార్యర్తలు వేరే పార్టీవైపు కన్నేసారు. వచ్చే ఎన్నికల్లోపు సైకిల్ ఎక్కితే బాగుంటుందా లేక కరాటం రాంబాబు (హస్తం) చేతి కిందకి వెళ్ళితే బాగుంటుంద అనే అయోమయంలో కొంత మంది ఊగిసలాడుతున్నారు. ఒక పార్టీని నడిపించాలంటే రాజకీయ అనుభవం కలిగి ఉన్న వ్యక్తయి ఉండాలి లేదా బడా నాయకుడైన అయ్యి ఉండాలి. ఈ రెండు లేకపోతే పార్టీ ముందుకు వెళ్ళటం కష్టం. ఈ రెండు లక్షణాలు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఇటివ లేకపోవటంతో పార్టీ పరిస్థితి మూలిగేనక్కపై తాడికాయ పడ్డట్టుగా ఉంది. ప్రస్తుతం అడపదడపగా ఉన్న పార్టీ ముందుకు నెట్టుకు వస్తుందనుకుంటే నాయకుల తీరుపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తి చెంది వేరే పార్టీవైపు తొంగిచూస్తున్నారు. 2019 నాటకి పూర్తిగా పట్టుకోల్పోతుందని క్రిందిస్థాయి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం నియోజకవర్గంలో తూతూ మంత్రంగా జరిగిందనే విమర్శలు పలువురు నుండి వ్యక్తం అవుతున్నాయి. ఆశించిన స్థాయిలో అది సక్సెస్ కాలేదనే విమర్శలు పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి వినిపిస్తున్నాయి. ఇక తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే అదికారం ఉన్న లేకపోయిన ప్రతి మండలంలో బడ బాబులే కాదు రాజకీయ ఉద్దండులు వెనకుండి నడిపిస్తున్నారు. ప్రజల్లోకి వెళ్ళి పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను వివరించటంలో ఏ నాయకుడు బాద్యతను తన భుజాలపై వేసుకుని ముందుకు వెళ్ళిన దాఖలాలు లేవని సాక్ష్యాత్తు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యాఖ్యానించటం కొసమెరుపు. . ప్రస్తుతం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి మరల ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకోవటానికి ప్రజల దగ్గరకు చేరువవుతున్నారు. ఇలాంటి పార్టీని రానున్న ఎన్నికల్లో ఎదుర్కోవాలంటే నియోజకవర్గంలో బాద్యత వహిస్తున్న వైఎస్సార్ పార్టీ నాయకులు కష్టపడి పనిచేయకపోతే గతంలో జరిగిన ఓటమినే చవి చూడాల్సి వస్తుందని కార్యకర్తలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. పార్టీ బలహీనపడుతుందనే దానికి నిదర్శనమే ఇటివ నియోజకవర్గంలోని ఒక అగ్రనాయకుడు బంధువు ఒకరు కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకున్నారు.ఏజెన్సీ, మెట్ట ప్రాంతానికి నాయకత్వం వహిస్తున్న ఏజెన్సీ టైగర్‌గా పిలిచే కరాటం రాంబాబు నాయకత్వంలో పనిచేయటం మంచిదని బావిస్తు కొంత మంది వైఎస్సార్ పార్టీకి చెందిన నాయకులు కరాటం రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. వైఎస్సార్ పార్టీ బలహీన పడటం కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకోవటం నియోజకవర్గంలో ఇలాంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఏజెన్సీ, మెట్ట ప్రాంతానికి నాయకత్వం వహిస్తున్న కరాటం రాంబాబు రానున్న ఎన్నికల్లోగా వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకుంటే ఏజెన్సీ, మెట్ట ప్రాంతంలో వైఎస్సార్ పార్టీ బలం పుంజుకున్నట్టేనని పలువురు నాయకులు అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ కరాటం రాంబాబు మాత్రం నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని ఆయన అనుచర గణం ముక్తకంఠంతో చెప్పుతున్నారు. పూర్తి స్థాయిలో పట్టుబిగిస్తున్న తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో ఎదుర్కోవాలంటే మాత్రం ఇకనైన వైఎస్సార్ పార్టీ నాయకత్వంలో మార్పులు తేవల్సిన అవసరం అధిష్టానానికి ఎంతైన ఉందని పలువురు విశ్లేషకులు సూచిస్తున్నారు.

అర్హులందరకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి పితాని సత్యనారాయణ



పెనుగొండ జనవరి 2 మనం న్యూస్ : అర్హులై న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, పించన్లు ఇవ్వ డమే తెలుగుదేశం ప్రభు త్వం లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన శాఖామా త్యులు పితాని సత్యనారాయణ అన్నా రు. పెనుగొండ మండ లం, సిద్దాంతం గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్య క్రమములో ఆయన పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు అందజేసారు. అంతేకాకుండా గ్రామంలో కొత్తగా 80 ఫించన్లు మంజూరైనాయని ఆయన తెలిపారు. ఇంకా రేషన్ కార్డులు కొత్తవి ఇవ్వడానికి సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పితాని అన్నారు. వికాలంగుల సదరన్ సర్టిఫికెట్లు కొరకు ఆచంటలో క్యాంపు నిర్వహించామని అందులో అర్హులైన వారికి కూడా పించన్లు వస్తాయని అన్నారు. ప్రజల నుండి ముఖ్యంగా సీతమ్మకాలనీలో రోడ్లు విషయం మాట్లాడగా ప్రస్తుతం నిధులు కొంతవరకు మాత్రమే వచ్చాయని పూర్తి స్థాయిలో నిధులు రాబట్టి రోడ్లు వేస్తామని ఇందులో రాజకీయాలు కాని, వైషమ్యలుగాని ఉండవని కుల, మతాలకు అతీతంగా చిత్తశుద్దితో పనిచేస్తామని ఒకింత ఆవేశంగా మంత్రి అన్నారు. గతంలో గ్రామంలో కేవలం 490 మాత్రమే పించన్లు ఉండేవని తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన మూడున్నరేళ్ళలో ఆ సంఖ్యను 1050 పెంచిన ఘనత మా ప్రభుత్వానికే చెందుతుందని ఆయన తెలిపారు. తరువాత గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి మహిళలకు పళ్లు ఫలాలు అందించారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ బిరుదుగంటి రత్నరాజు, మార్కెట్‌యార్డు ఛైర్మన్లు సానబోయిన గోపాలకృష్ణ, ఉప్పలపాటి సురేషబాబు, జెడ్‌పీటీసి రొంగల రవికుమార్, యంపీపీ పల్లి జూలీసురేఖ, గ్రామ టిడిపి అధ్యక్షుడు ఉండవల్లి సత్యనారాయణ (చిన్ని), యంపీటీసీలు కుక్కల రామకృష్ణ, గటిగంటి సుజాతాపాపారావు, కవురు శ్రీరామ్మూరి, శీలం శ్రీను, చింతపల్లి జేమ్స్, నక్కా చిన్నకాపు, యంఆర్ఓ శ్రీనివాస్, యండీఓ పద్మిణి, అధికారులు, అనధికారులుతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న దృశ్యం

అర్హతగల ప్రతికుటుంబానికి సంక్షేమ పథకం

ప్రభుత్వ విప్ దెందులూరు శాసన సభ్యులు

చింతమననేని ప్రభాకర్



ఏలూరు మనం ప్రతినిధి : నియోజకవర్గంలో అర్హతగల ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం అమలు అందిస్తామని ప్రభుత్వ విప్ దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. రామారావుగూడెంలో ఎస్‌సి కాలనీలో రైతులతో సొసైటీగా ఏర్పడి పేద ఎస్‌సిలకు చెరువును లీజుకివ్వాలని దీనివలన పేదదళితులు ఆర్థికాభివృద్ధి సాధించగలరని రాష్ట్ర ప్రభుత్వవిప్ చింతమనేని ప్రభాకర్ మత్స్యశాఖా ఫీల్డుఅ. దికారి రమణరావును ఆదేశించారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 8 గ్రామాల్లో పర్యటించిన అనంతరం మంగళవారం మధ్యాహ్నం రామారావుగూడెంలో జరిగిన గ్రామసభలో ఆయన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును వివరించారు. ప్రజాస్వామ్య బద్దంగా అర్హతగల ప్రతీ పేదకుటుంబానికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, దళితులు ఆర్థికాభివృద్ధి సాధిస్తామని ముందుకు రావడం అభినందనీయమని ఆయన చెప్పారు. రామారావుగూడెం శివారు మలకచర్ల గ్రామానికి చెందిన మద్దా రమేష్, వెంకటేశ్వరరావు, తదితరులు ప్రభుత్వవిప్‌కు వినతిపత్రం అందిస్తూ గ్రామంలో ధర్మారావుచెరువును తమకు అప్పగిస్తే చేపలు పెంచి ఆర్థికంగా అభివృద్ధి సాధించగలమని కోరగా దీనిపై చింతమనేని స్పందిస్తూ సమాజంలో దళితుల ఆర్థికఅభ్యున్నతికి సంబంధించి ధర్మారావుచెరువును దళితపేదలకు ఇవ్వడానికి ఒక సొసైటీని ఏర్పాటు చేయాలని దీనివలన ఆగ్రామంలో దళితులు ఆర్థిక ప్రగతి సాధిస్తారని ఆయన చెప్పారు. రామారావుగూడెం గ్రామంలో 12 గృహాలు మంజూరు చేస్తామని, 27 మంది పేదలకు క్రొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు చింతమనేని చెప్పారు. ప్రజారోగ్యం విషయంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి యన్‌టిఆర్ ఆరోగ్య సేవ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వినూత్న పథకాలు తీసుకువచ్చామని రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ చెప్పారు. ఖరీదైన వైద్యాన్ని సామాన్య, మధ్యతరగతి వారికి అందుబాటులోనికి తీసుకువచ్చామన్నారు. చంద్రన్నభీమా అసంఘటిత కార్మికులకుటుంబాలకు ధీమానిచ్చే పథకమని అన్నారు. ఈపథకం కార్మిక కుటుంబాలకు గుండెధైర్యాన్నిచ్చిందన్నారు. రాష్ట్రం విభజన అనంతరం ఆర్థికలోటు ఉన్నప్పటికీ పెన్షన్లక్రింద ఇచ్చేసొమ్మును ఐదు రెట్లు పెంచి 45 లక్షలమందికి వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పేదవాళ్లు కూడా పండుగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రంజాన్; క్రిష్టమస్, సంక్రాంతి పండుగలకు చంద్రన్న కానుకలను అందిస్తున్నామన్నారు. గ్రామీణ గృహనిర్మాణాలతో క్రొత్త ఏడాది గృహప్రవేశాలు కూడా చేయబోతున్నామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర మిషన్ క్రింద రాష్ట్రంలో 16 లోల మరుగుదొడ్లు నిర్మించగా ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలో రెండులక్షల మరుగుదొడ్లు నిర్మించి ఓడియఫ్ సాధించామన్నారు. పట్టిసీమతో కృష్ణా గోదావరి నదుల అనుసంధానం సాధించి మూడేళ్లుగా ఎగువు కృష్ణా ప్రాజెక్టు నుంచి నీరురాకపోయినా కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేసుకుని వేలాదికోట్ల రూపాయలు ఆదాయం పొందారని చింతమనేని ప్రభాకర్ చెప్పారు. దేశ సాగునీటి పారుదల చరిత్రలో పోలవరం ప్రాజెక్టు ఒక అద్భుతంగా చెప్పుకునే రూపాయలు ఆదాయం పొందారని చింతమనేని ప్రభాకర్ చెప్పారు. దేశ సాగునీటి పారుదల చరిత్రలో పోలవరం ప్రాజెక్టు ఒక అద్భుతంగా చెప్పుకునే రోజులు త్వరలోనే రానున్నాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి, వ్యవసాయ స్థిరీకరణకు పోలవరం ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందన్నారు. గత ప్రభుత్వాలుచేసిన తప్పులు మూలంగా అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్తు వ్యవస్థను ముఖమంత్రిగా చంద్రబాబునాయుడు పగ్గాలు పట్టిన వెంటనే ఈవ్యవస్థను గాడిన పెట్టడమే కాకుండా స్వల్ప కాలంలో మిగులు విద్యుత్తు సాదించి నిరంతర వెలుగులు అందించే రాష్ట్రంగా నిలబెట్టార న్నారు. అటువంటి నాయకుని సారథ్యంలో ఎన్నో విజయాలు సాధిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు పూర్తి సహకారం, అండదండలు అందించాలని ఈ సందర్భం గా ప్రభాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎఎంసి ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, జెడ్‌పిటిసి ముప్పిడి సక్కుకుమారి, ఎంపిపి పప్పుల సుశీల, జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీధర్ బాబు, ఆర్‌డబ్ల్యుయస్ యస్‌ఇ అమరేశ్వరరావు, మండల జన్మభూమి ప్రత్యేకాధికారి శైలజ, దెందులూరు మండల ఉపాధ్యక్షులు మోతుకూరి నరసింహ శోభన్‌బాబు, తహశీ ల్ధారు సత్యనారాయణ, రామారావుగూడెం, పెరుగు గూడెం, చల్లచింతలపూడి, శ్రీరామవరం, కొత్తగూడెం మేదినారావుపాలెం, జోగన్నపాలెం, దెందులూరు మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఆయా గ్రామసభల్లో పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

పభుత్వ పధకాలును ప్రజలు అందిపుచ్చుకోవాలి

ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు

రావులపాలెం,జనవరి 2, మనం న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న 5వవిడత జన్మభూమిమాఊరు కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని ముమ్మిడివరప్పాడు, కేతరాజుపల్లి గ్రామలలో మంగళవారం సర్పంచ్‌లు నిచ్చెనకోళ్ల వెంకటేశ్వరరావు, కాసా చాముండేశ్వరిఅధ్యక్షతన జన్మభూమిమాఊరు కార్యక్రమం లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమాశాల్లో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సందేశాన్ని విద్యార్థినీ ,విద్యార్థులకు మండల అభివృద్ధి అధికారి వై.ఉమామహేశ్వరరావు తెలియజేసారు. అనంతరం పలు ప్రభుత్వ పధకాలు, వాటి అమలు గురించి ప్రజలకు వివరించారు. లబ్దిదారులకు రేషన్‌కార్డులు, పించన్లు పంపిణీచేసారు. జన్మభూమి



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడివో

మావూరు కార్యక్రమంలో పలుసమస్యలుపై అర్జీలును అధికార్లు స్వీకరించారు. అదేవిధంగా గోపాలపురం పిహెచ్‌సిఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం, సామూహిక సీమంతాలు, గర్భిణీలకు పౌష్టికాహార మందులు అందజేసారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి మీనా ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన ఏర్పాటుచేసి రైతులకు పలువిషయాలపై అవగాహనకల్పించారు. గోపాలపురం పశువైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో పశువులుకు పలు పరీక్షలునిర్వహించి వ్యాధినిరోధకటీకాలు అందించారు. అదేవిధంగా గ్రామంలో జాతీయ ఉపాధి హామీపధకంలో భాగంగా నిర్వహించిన పనులుపై ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనా పోస్టర్లును ఏర్పాటుచేసారు. అదేవిధంగా సాంఘికసంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక పోస్టరును విడుదలచేసారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రజనీకం ప్రభుత్వ పధకాలు అందిపుచ్చుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట చెల్లయ్య, జడ్పీటీసి సాకా ప్రసన్నకుమార్, ప్రజాప్రతినిధులు, రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె.దేవందర్, సువర్ణకుమార్, బి.ప్రసాద్ మరియు కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్‌వి.వెంకటరెడ్డి, డి.మోహన్‌లు పాల్గొన్నారు.

దంత వైద్యుల దాతృత్వం

కాకినాడ, జనవరి 2, మనం న్యూస్: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) సభ్యులు దాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక పగోడా స్కూల్లో ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించేదుకు వెళ్ళిన ఐడిఎ సభ్యుల బందం ముందు పిల్లలు తమ ప్రావీణ్యతను చాటుకోవడమేకాక దాని అవసరమైన మౌలిక సదుపాయాలు విజ్ఞప్తి చేయగా... సీనియర్ దంతవైద్యులు డా. రావు, డా. జమ్మి శిరీష, అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. అడ్డాల సత్యనారాయణ ముగ్గురు కలిసి రూ.12వేలు చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేసారు. ఈ మొత్తంతో పాఠశాలలో బల్లలను ఏర్పాటుచేయాల్సిందిగా కోరారు. విద్యార్థులలో కళలను గుర్తించి అసోసియేషన్ అధ్యక్షులు డా. రఘురామ్ ప్రత్యేక డ్రమ్స్ను బహూకరించారు. కార్యదర్శి రవిచంద్ ప్రెసిడెంట్ పోటూరి శిరీష సభ్యులు చైతన్య దీప్తి, అమ త, అజయ్ కుమార్, రమ్య, శ్రీనివాస్, పద్మావతి, స్వర?రాజ్, క ష?మోహన్, మోనిక, తన్మయితోపాటు వారు కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు. డా. రఘురామ్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు సహకారంతో దంతవైద్య శిబిరాలు భారీఎత్తున గత 45రోజులలో నిర్వహించడం జరిగిందని ఆ సమయంలో వివిధ పాఠశాల టీచర్స్ చేసిన విజ్ఞప్తి సమంజసంగా ఉండడంతో వాటి ఆచరణకు నడుంకట్టామన్నారు. పగోడా పాఠశాలకు మరిన్ని సౌకర్యాల ఏర్పాటుకు తప్పక సహకరి స్తామని చెప్పారు. సీనియర్ డెంటిస్ట్ డా. రావు మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా పొందే ఆనందం విలువ కట్టలేనిదని వ త్తిరీత్యా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో రిలీఫ్ కలిగిస్తుం దన్నారు. సంపాదనలో కొంతశాతం సేవా కార్యక్ర మాల నిర్వహణకు వెచ్చిండండ్వారా వ త్తికి న్యా యం చేసినవారమవుతామని ప్రభోదించారు. యువ దంత వైద్యులు కూడా సేవా కార్యక్ర మాల లో భాగస్వామ్యం వహించాలని ఆయన పిలుపు నిచ్చారు.



పాఠశాలకు డ్రమ్స్ అందిస్తున్న దృశ్యం

మహిమల గ్రంథం శ్రీమత్ భాగవతం

కాకినాడ, జనవరి 2, మనం న్యూస్: భగవంతుని మహిమలతో పాటు భగవతేక్తుల విశేష చరిత్రలను పొందుపరుసూ రూపొందించిన శ్రీమత్ భాగవతం ఎంతో ఆధ్యాత్మిక సందేశాన్ని మనకి అందిస్తుందని న్యాయ వేదాంత శిరోమణి ఉత్తరాధిమఠ సుధా పండితులు సులేభావి నరశింహాచార్ అన్నారు. స్థానిక జగన్నాథపురం విష్ణాలయంలో వారంరోజులపాటు నిర్వహించనున్న శ్రీమత్ భాగవత ప్రవచన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బడే గోవిందరావు జ్యోతీప్రజ్వలన చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ. దుర్గాభవానితో కలిసి ఆలయ మర్యాదలతో నరశింహాచార్యులను సత్కరించగా ఆలయ విశిష్టితను ఆలయ ప్రధానార్చకులు కోసూరి వెంకట శోభనాద్రి ఆచార్యుల వివరించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి నరశింహాచార్యులు మాట్లాడుతూ శ్రీమత్ భాగవత గ్రంథంలో సుమారు 18వేల శ్లోకాలు ఉన్నాయని దీనిద్వారా భగవంతునియొక్క అనుగ్రహాన్ని పొందిన భక్తాగ్రేసుల చరిత్రను మనం తెలుసుకోవడానికి వీలుందన్నారు. హిందూ ధర్మంలో అందరిని గౌరవిస్తు అందరి సేవలు భగవంతునికి అర్పించే విధంగా ఉండడం గొప్పతనమని చెప్పారు. భగవంతుని విశేషాలను తెలుసుకోవడం ద్వారా మానవ జీవనంలో క్రమశిక్షణా జీవన విధానం అలవాటు అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో మధ్వసభ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి, కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు, సంయుక్త కార్యదర్శి పరశు రామ్, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషు, ఉదయగిరి శేషగిరిరావు, మధ్వ యువజన కమిటీ అధ్యక్షులు యాతగిరి మధ్వేష్తోపాటు భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



సులేభావిని సత్కరిస్తున్న బడే గోవిందరావు బందం.

రోటరీ సేవలు అభినందనీయం



కాకినాడ, జనవరి 2,మనం న్యూస్: రోటరీ క్లబ్ కాకినాడ ఏర్పాటు చేసి 75 సం! వార్షికోత్సవ సందరేంగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీనియర్ ఆడిటర్ కె.వి.ఎస్. ఆంజనేయమూర్తి 75వ జన్మదినోత్సవం పురస్కరించుకుని భారీస్థాయిలో వేడకలను క్లబ్ అధ్యక్షులు చోడవరపు మూర్తి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. సన్మానానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఆంజనేయమూర్తి మా ట్లాడుతూ పిఠాపురం మహారాజా నేత త్వంలో ఏర్పడిన కాకినాడ రోటరీ క్లబ్ అనేక నూతన క్లబ్ల అవిర్భావానికి వేదిక అవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజసేవకి ఎప్పటికప్పుడు రోటరీ సభ్యులు అంకితమవ్వడం ఎంతో ఆనందం కలిగి స్తోందని రోటరీ డిస్ట్రిక్ట్లో కాకినాడ రోటరీ క్లబ్ కు ప్రెత్యేక స్థానం ఉందని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ వాకచర్ల సూర్యం ,గవర్నర్ ఎలక్ట్ వీరభద్రారెడ్డి (బాబి), జి.కె. శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రసంగిస్తూ ఆంజనేయ మూర్తి ఆధ్వ ర్యంలో రోటరీ సేవా ప్రపంచం లోకి వచ్చిన తమం దరికి ఎంతో మేలు చేకూరిందని దానిద్వారా సమా జానికిసేవలు అందించాలన్న భావనకు అంకి తమ య్యామని చెప్పారు. కార్యక్రమంలో రోటరీ గోల్డె న్ జూబ్లీ అధ్యక్షులు ఉదయభాను, రోటరీ స్మార్ట్సిటీ అధ్యక్షులు వాకచర్ల రవి, కురెళ్ళ సూర్యనారాయణ, గ్రంధి రాజా, రోటరీ సెంట్రల్ పూర్వాధ్యక్షులు వై. వెంకటేష్ పలువురు ఆంజనేయమూర్తిని ఘనంగా సత్కరించారు.

అగ్నిప్రమాద భాదితులకు ప్రభుత్వ సహాయం

నరసాపురం, మనం న్యూస్ : నరసాపురం పట్టణం 22 వ వార్డ్ అగ్నిప్రమాద భాదితులకు ప్రభుత్వం నుండి తక్షణ సహాయంగా రూ.5000 /- లు నగదు, నిత్యావసర సామానులు కొనుటకు రూ.1000 /- మొత్తం రూ.6000/- లు , బియ్యం 20 కేజీలు, దుప్పట్లు పంపిణీ చేసారు.నరసాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు సజ్జా బుజ్జి రూ 10,000/- లు, అధికారి యేసు రూ.10,000 /- , స్వరా?ంధ్ర గ్రూప్ రూ 24,000/- లు, పట్టణ టి.డి.పి. కమిటీ రూ 15 వేలు, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రూ 5 వేలు, డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పొత్తూరి రామరాజు రూ 5 వేలు,దేవి కట్ పీసెస్ నల్లా నాగేశ్వరరావు బాధిత మహిళలకు చీరలు,దుప్పట్లు, తెలుగు యువత 25 కేజీలు 13 బస్తాలు,నిత్యావసర వస్తువులు, మల్లవరం సర్పంచ్ ఏలూరి వరప్రసాద్ రూ 5,000 /- లు, ఆత్మురి నరసయ్య రూ. 5వేలు ఆర్ధిక సహాయం చేసారు



మొత్తంగా భాదితులకు ఒక్కొకరికి రూ 11 వేలు నగదు , 45 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, సామానులు, చీరలు, దుప్పట్లు అగ్నిప్రమాద భాదితులకు ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పంపిణీ చేసారు.ఈ సందరేంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ దురద ష్టవశాత్తు అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం



తో నిరాశ్రుయలైన భాదితులను ఆదుకుంటామని, భోజన సదుపాయం ఏర్పాట్లను చేసి పునరావాసం గా ప్రస్తుతం స్కూల్ బిల్డింగ్ ను ఏర్పాటు చేసామని భాదితులకు పట్టాలు పంపిణీ చేసి శాశ్వత గ హలు నిర్మిస్తామని తెలిపారు. వీరితో సబ్ కలెక్టర్ , మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ చైర్మన్, పట్టణ పార్టీ ప్రెసిడెంట్, సెక్రటరీ తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన విద్యావికాస్ సంక్రాంతి సంబరాలు

జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ :ధనుర్మాసం మొదలుకొని సంక్రాంతి నెల ప్రారంభించి తెలుగు వారి ఇంట రంగవల్లులతో, గంగిరెద్దుల నాట్యాలు, హరిదాసుల గానాలు, ఆడపడుచుల ఆటపాటలతో సూర్యడు మకరరాశిలో ప్రవేశించినప్పుడు సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా జరుపుకుంటాం, ఆనాటి సంక్రాంతి ఆచార సాంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో వాటిని నేటితరానికి తెలియజూయాలనే ఉద్దేశ్యంతో విద్యావికాస్ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం గణపతి పూజ యాజమాన్యం పి.సతీష్‌చంద్, వి.శ్రీనివాస్ చేతుల మీదుగా జరిపి ప్రారంభించారు.బోగిపళ్ళు పోయడం ,గొబిళ్ళు పాటలు, కోలాటం,ఆడపడుచుల సంక్రాంతి పాటలు అంబరాన్నంటేలా జరిగాయి.ఇలా మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం



వరకు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం చూపరులను ఉర్రుత లూగించే విధంగా విద్యార్ధులు అలరించారు.అలాగే రాముడు, లక్ష్మణుడు, రావణసురుడు,దుర్యోధనుడు వంటి పురాణ పాత్రలతో విద్యార్ధులు ఏకపాత్రాభినయంతో కనువిం దు చేశారు.వీటిలో దుర్యోధనుడు, రావణుడు ల సంభా షణలు ఒళ్ళు గగుర్పొడిచే విధంగా పాత్ర



ధారులు ప్రదర్శించారు.ఈ సంబరాలకు సంస్థ శ్రేయో భిలాషులకు, మిత్రులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆహ్వానాన్ని అందుకొని విచ్చేసి ఈ సంబరాలను తిలకించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వి.ప్రసన్నలక్ష్మి, డైరెక్టర్ పి.లక్ష్మిప్రసన్న పిండివంటలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంబరాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసాపురంలోభారీ అగ్నిప్రమాదం

కట్టెల పొయ్యి ద్వారా మంటలు వ్యాపించి 6 ఇళ్లు దగ్ధం

సుమారు 10 లక్షలు రూపాయల ఆస్థి నష్టం





నరసాపురం, మనం న్యూస్ : వారంతా కూలీనాలి చేసుకుని పొట్ట నింపుకునే శ్రమజీవులు. ప్రతీరోజు శ్లాబ్‌వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తారు. రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న వారి ఇళ్ళు అగ్నికీలల్లో కలిసిపోతుండడంతో వారి ఆక్రందనలు చూపరులను కంటతడి పెట్టించాయి. వివరాల్లోకెళితే నరసాపురం పట్టణంలోని 22 వార్డు కొత్తకాలనీలో మంగళవారం కట్టెలపొయ్యి ద్వారా మంటలు వ్యాపించి 6 తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైపోయాయి. దీనికి సంబంధించి నరసాపురం ఫైర్ ఆఫీసర్ అందే రామకష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణం లోని 22 వార్డుకి చెందిని విల్లా రాము తాటాకింట్లో మంగళవారం ఉదయం అతని భార్య వంట ఇంటి పనుల నిమిత్తం కట్టెలపొయ్యిని వెలిగించి బయటకు బట్టలు ఉతుక్కునేందుకు సమీపంలోని కాలువ వద్దకు వెళ్ళిందని స్థానికులు చెప్పారన్నారు. ఈలోపు కట్టెల పొయ్యి నుంచి మంటలు వ్యాపించి ఆటకు చూరికి అంటుకున్నాయని తెలిపారు. మంటలు కొన్ని క్షణాల్లో ఇళ్ళంతా సమీపించి గాలివాటుకి సమీపంలోని 5 తాటాకిల్లుకు మంటలు వ్యాపించా యని పేర్కొన్నారు. ఇళ్ళలోని దాచిన బంగారం, నగదు, ఎల్కక్టానిక్ వస్తువులు పూర్తిగా కలిపోయినట్లు రామకష్ణ తెలిపారు. సుమారు ఆస్తి నష్టం 10 లక్షల అని తెలిపారు. మంటలని అదుపుచేసిన వారిలో అగ్నిమాపక సిబ్బంది పార్ధసారధి, ప్రసాద్, శ్రీను, వెంకటేశ్వరరావు, రెడ్డి తదితరులున్నారు.

వాసుదేవాలయంలో ధనుర్మాస పూజలు

లక్ష్మీనరసింహావతావరణంలో అలంకరణ

మనం ఏలూరు సిటీ : పవర్‌పేట స్టేషన్ రోడ్డులోని శ్రీదేవిభూదేవి సమేత శ్రీవాసుదేవ స్వామి ఆలయం వద్ద గతనెల 16వ తేదీ నుండి జరుగు తున్న శ్రీవారి ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగ ళవారం స్వామివారికి లక్ష్మీనరసింహావతారం అలంక రణ జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత సుప్రభాతసేవ, తిరుప్పావై, నిత్యపూజ, సహస్ర నామార్చనలు, బాలభోగ వినియోగం, టిటిడికి చెందిన మద్దుల బేబిసరోజిని సౌజన్యంతో తిరుప్పా వె ప్రవచన నిర్వహణ జరిపారు. విశేష హారతులు ఇచ్చి ఆరాధించారు. ఆలయ అర్చకులు కందుకూరి వెంకట విజయ్‌కుమార్ భక్తులతో పూజలుచే యించారు. ఆలయ కార్యనిర్వాహాణాధికారి ఎ రవిశం కర్, భక్తులకు తగు ఏర్పాట్లు చేసారు. ధర్మక ర్తల మండలి ఛైర్మన్ యర్రంశెట్టి సుమన్, ట్రస్ట్ కొంపెల్ల తాయారు, మెరుగుమువ్వల శ్రీనివా స్‌యాదవ్, అల్లి వెంకటేశ్వరరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 8వ తేదీ వరకు దివ్యదశా వతారాలు జరుప బతామని 14వ తేదీన గోదావా సుదేవ స్వామివార్ల కళ్యాణం జరుగుతుందని చెప్పా రు. అగ్రహారంలోని జనార్ధనాస్వామి ఆలయం వద్ద స్వామివారికి వామనా వతారంగా అలంకరించి పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు పవనాచా ర్యులు భక్తులతో పూజలు చేయించారు. ఆలయ కార్యనిర్వాహాణాధికా రి కూచిపూడిశ్రీనివాస్,సిబ్బం తగు ఏర్పాట్లు చేసారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి



రాజమహేంద్ర వరం మనం న్యూస్: రాజమహేం ద్రవరం పోలీసు అర్బన్ జిల్లా పరిధి లో కడియం మండ లం వేమగిరి శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న 12 మంది ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 53 వేల 400 రూపాయలు, 12 ద్విచక్రవాహనాలు, 13 సెల్ ఫోన్ ఫోన్ లు, 1 ప్లాస్టిక్ టేబుల్, 15 కుర్చీలు, పేకలు స్వాధీనం చేసుకున్నారు. ఎంతో దర్జాగా పేకాట ఆడుతున్నా వారిపై అర్బన్ జిల్లా ఎస్.పి రాజకుమారికి విశ్వసనీయ వర్గాల సమాచారం ద్వారా తెలిసింది. ఎస్.పి ఆదేశాల మేరకు ఎజిఐఎస్ ఎస్.ఐ. శివాజీ , వారి సిబ్బంది మెరుపు వేగంతో స్పందించి పేకాట శిబిరంలో ఉన్న వారిని అందరినీ అదుపులోకి తీసుకున్నట్టుఎజిఐఎస్ఎస్ఐ శివాజీ తెలిపారు.

140 మందికి ఉచిత వైద్యసేవలు



మనం ఏలూరు సిటీ : ఏలూరు మండలం కొమడవోలు గ్రామ పంచా యితీ కార్యాలయం వద్ద మంగళవారం గుడివాకలంక వైద్యకేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో 140 మందికి ఉచిత వైద్యసేవలను అందజేసారు. ఈ సందర్బంగా ఆరోగ్యపరిరక్షణకు డాక్టర్ గంగాభవాని తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నపిల్లల పెంపకంలో అవలంభించాల్సిన పద్ధతులను వివరించారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం దాగుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి డి అరుంధతి, ఎంపి హెచ్ఎస్ ఎస్‌కె సూర్యాన్, ఎఎన్ఎం పి జయ, ఆశా కార్యకర్తలు బి సూర్యకుమారి, జి. సరిత, డి మేరి, వైద్యమిత్ర సుశీల, హెల్త్ అసిస్టెంట్ బి నరసింహరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు పి సీతామహాలక్ష్మి, జి రాజ్యసుధ, జి తేజావతి, వీరలక్ష్మీ, నాగేశ్వరమ్మ, సోములమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని కొమడవోలు గ్రామ సర్పంచ్ గంటా సత్యనారాయణ ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి యువి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలునికి చందన అలంకరణ



మనం ఏలూరు సిటీ : ధనుర్మాసం పౌర్ణమి సందర్బంగా మంగళవారం స్థానిక శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం వద్ద స్వామివా రికి చందనంతో ప్రత్యేక అలంక రణ జరిపారు. స్థానిక అసంగానంద దత్తా ఆశ్రమం ఆధ్వర్యంలో గీతాపారాయణలోని 18 అధ్యాయాలను పటించారు. తిరుప్పావై ప్రవచనలు నిర్వహించారు. సహస్రదీపాలంకరణ, ప్రత్యేక భజనలు నిర్వహిం చారు. తాడేపల్లిగూడెంకి చెందిన భక్తబృందం ప్రత్యేక సంకీర్తనలు ఆలపించారు. ఆలయ అర్చకులు వేదాంతం శ్రీనివాసాచార్యులు భక్తులతో పూజలు చేయించారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శిచు కుని, మొక్కుబడులు చెల్లించుకుని, భక్తిసంకీర్తనలు ఆలపించి, భజనలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులతో ఆలయ ప్రాంతం కిటకిటలాడింది.

బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు శుభవార్త

ఏలూరు మనం న్యూస్ : బిఎస్ఎన్ఎల్ ల్యాండ్ లైన్, బ్రాడ్ బ్యాండ్, కాంబో వినియోగదారులు ఉచిత నైట్‌ఫ్రీ కాలింగ్ సమయాలు సవరించామని టెలికామ్ జనరల్ మేనేజర్ కె.ఎస్. వరప్రసాద్ తెలిపారు. ఈ సవరించిన సమయాలు జనవరి 1 తేదీనుండి అమలోనికి వచ్చాయని అన్నారు. రాత్రి 10.30గం టల ను నుండి, ఉదయం 6 గంటల వరకు ఆదివారాలలో రోజంతా దేశవ్యాప్తంగా అన్నీ నెట్‌వర్క్‌లకు అపరిమితంగా ఉచితంగా కాలింగ్ మాట్లాడవచ్చునన్నారు. కావున వినియోగ దారులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాల్సింది కోరారు. మరిన్ని వివ రాలకు సమీపంలోగల కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను లేదా టెలి కామ్‌జనరల్‌మేనేజర్‌కార్యాలయనందుసంప్రదించవచ్చునన్నారు.





నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
   1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
   1) 120 2) 210
   3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
   1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
   2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
   3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
   1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
   2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
   3) ప్రధానమంత్రి
   4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
   1) సభ్యుల్లో 1/4 వంతు
   2) సభ్యుల్లో 1/2
   3) మొత్తం సభ్యులు
   4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
   1) రూ.75 లక్షల వరకు
   2) రూ.1 కోటి వరకు
   3) రూ.3 వరకు
   4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
   1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
   3) ఐపీసీ కోడ్ 4) హెచ్ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
    1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
    3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
    1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
    2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
    3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
    4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
    1) రిటర్న్ దాఖలు చేయడం
    2) ఇన్‌వాయిస్ రూపొందించడం
    3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
    4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
    1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
    2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
    3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
    4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
    1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
    1) 1 శాతం 2) 2 శాతం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

    3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
    1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
    3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
    1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
    3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
    1) 2014 - 15 2) 2015-16
    3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
    1) 12 శాతం 2) 13 శాతం
    3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
    3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
    1) ధరల నియంత్రణ
    2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
    3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
    1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
    2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
    3) జీఎస్టీ కౌన్సిల్
    4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
    1) 10404 2) 14404
    3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
    1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
    3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
    1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
    3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
    1) 126 2) 266
    3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
    1) సెజ్ వ్యవహారాలు
    2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
    3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
    1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
    2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
    3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
    4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
    1) 10 శాతం 2) 90 శాతం
    3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
    1) 20 శాతం 2) 30 శాతం
    3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
    1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
    3) ప్రాధాన్యతా డీలర్
    4) హెచ్ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
    1) బీఐఎన్ 2) యూఐఎన్
    3) యూడీఐ 4) టీఏపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
    1) 3 శాతం 2) 17 శాతం
    3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
    1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
    2) వినియోగదారుల సంక్షేమ నిధి
    3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2; 5) 2; 6) 1; 7) 2; 8) 1; 9) 4; 10) 4; 11) 1; 12) 3; 13) 2; 14) 3; 15) 3; 16) 4; 17) 1; 18) 2; 19) 3; 20) 1; 21) 4; 22) 1; 23) 2; 24) 3; 25) 1; 26) 3; 27) 3; 28) 1; 29) 2; 30) 4; 31) 2; 32) 2; 33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
   1) 2001-10 2) 2011-20
   3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 22 2) మే 22
   3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
   1) యునెస్కో 2) యూఎన్ఈపీ
   3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
   1) పశ్చిమ కనుమలు
   2) ఈశాన్య హిమాలయాలు
   3) తూర్పు కనుమలు
   4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
   1) మెక్సికో 2) నైరోబీ
   3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
   1) శ్రీలంక 2) వెనెజువెలా
   3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
   1) 46 2) 48
   3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 1993 2) 1994
   3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
   1) చెన్నై 2) బెంగళూరు
   3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూఢిల్లీ
    3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
    1) గిర్ అడవులు
    2) వేనాడ్ అభయారణ్యం
    3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
    1) ఎకోటైప్ 2) ఎకోటోన్
    3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
    1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
    3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
    1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
    3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
    1) జనాభా 2) జీవ మండలం
    3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
    1) ఆకురాల్చే అడవి
    2) వర్షాధార అడవి
    3) గడ్డి నేల
    4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2; 2) 2; 3) 2; 4) 1; 5) 4; 6) 1; 7) 3; 8) 1; 9) 1; 10) 4; 11) 1; 12) 2; 13) 1; 14) 1; 15) 3; 16) 4; 17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice
Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice
The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.
1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

అర్హులైన పేదలకు రేషన్ కార్డులు

● ఎంపీ మాగంటి బాబు



మనం ఏలూరు సిటీ : జిల్లాలో అర్హులైన 10270 మందికి క్రొత్తగా రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఏలూరు పార్లమెంటు సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) చెప్పారు. స్థానిక ఎంఆర్‌సి కాలనీలో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంపి మాగంటి బాబు మాట్లాడుతూ అర్హులైన ఏఒక్కరూ కూడా ప్రభుత్వంఅందించే సంక్షేమ కార్యక్రమం అందకుండా ఉండకూడదనే ఉద్దేశ్యంతో పలుమార్లు అటువంటి అర్హులైన వారిని ప్రభుత్వం గుర్తిస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే కొత్తగా రేషన్ కార్డులుకోసం దరఖాస్తు చేసిన 10270 మందిని ఆన్‌లైన్‌లో పొందుపరిచి వారికి జన్మభూమి గ్రామసభలు ద్వారా అందిస్తున్నామ న్నారు. పెన్షన్లు క్రింద ఇచ్చే సొమ్మును ఐదురెట్లు పెంచడంతోపాటు ప్రతీనెలా ఖచ్చితంగా మొదటి రెండు తేదీల్లోనే అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏలూరు నగరంలోని ఎంఆర్‌సి కాలనీ మొదటి డివిజన్‌లో ప్రతీనెలా 5 లక్షల రూపాయలు చొపప్పున ఏడాదికి 60 లోలు వంతున పెన్షన్లు క్రింద అందిస్తున్నామన్నారు. సియం చంద్రబాబు చేసిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఇంకెవరూ చేయలేరని అలా చేసిఉంటే తాను చెవి తెగ్గొట్టుకుంటానని మాగంటి బాబు అన్నారు. తన రాజకీయ అనుభవంలో ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాలు గతంలో ఎప్పుడూ చూసి ఉండలేదన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు గతంలో ఎక్కడైనా అమలు చేసినట్లు చూపిస్తే తాను తలవంచుకుంటానన్నారు. ప్రజల్లో సంతోషస్థాయిని పెంచేందుకే ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, భవిష్యత్తు తరాలకు అవసరమైన వనరులను సమకూర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాసేవకే అంకితమయ్యా రన్నారు. శాసనసభ్యులు బడేటి కోట రామారావు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. మహిళలకు ఆస్థిలోహక్కుతోపాటు రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. అదేవిధంగా మాగంటి రవీంధ్రనాధ్ చౌదరి పేదవారు కోరిన కోరికన్నింటినీ తీర్చడంద్వారా ప్రజల గుండెల్లో అభిమానాన్ని చూరగొన్నారన్నారు. నగర మేయరు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరు నగర సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎంఆర్‌సి కాలనీలో గత మూడు సంవత్సరాలుగా 7 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. అర్హులైన వారందరికి పెన్షన్లు రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. పేదప్రజలకు ప్రయోజనం చేకూర్చే అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి వారి హృదయాలలో నిలుస్తామన్నారు. మంచినీటి సమస్య తలెత్తకుండా అందరికీ రక్షిత మంచినీరుఅందించే కార్యక్రమం ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్, జన్మభూమి పర్యవేక్షణ ప్రత్యేకాధికారి కరుణకుమారి, నగరపాలసంస్థ కోఆప్షన్ మెంబరు ఎస్ఎంఆర్ పెదబాబు, ఎఎంసి ఛైర్మన్ పూజారి నిరంజన్, డిప్యూటి మేయరు నాయుడు పోతురాజు, కార్పొరేటర్ కోరాడ దుర్గా మల్లేశ్వరి, మాజీ డిప్యూటి మేయర్లు చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, నగరపాలకసంస్థ కమిషనరు మోహనరావు, పలువురు కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని నగరంగా కాకినాడను తీర్చిదిద్దుతాం

5వ విడత జన్మభూమి కార్యక్రమంలో సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు



కాకినాడ, మనం బ్యూరో: రాష్ట్రంలో ప్రజా సమస్యలు లేని ఆదర్శనగరంగా కాకినాడను తీర్చి దిద్దుతామని, జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 5వ డివిజన్ పేర్రాజుపేటలోని కెఎస్ఎం నగరపాలక ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు వార్డు సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో జన్మభూమిలోని సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కరించామని ప్రజలు సమస్యలు చెప్పకోవడానికి జన్మభూమి-మాఊరు పెద్ద వేదికన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేని వారికి ఇచ్చామని, ఒక మనిషికి 5 కేజీలు చొప్పన బియ్యం ఇస్తున్నామని, కాకినాడ సిటీ నియోజకవర్గంలో 78 వేల రేషన్ కార్డులు వున్నాయని, నెలకు 2కోట్ల,95 లక్షలు, 85 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రతీ ఒక్కరికీ 10 వేల రూపాయలు చొప్పన ప్రభుత్వం అందజేస్తుందని, ఇప్పటికే ఆరు వేల రూపాయలు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. పనులకు వెళ్ళి ప్రమాదం జరిగి ఇంటి యజమాని చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని, మన ముఖ్యమంత్రి చంద్రన్న బీమా పథకం ప్రవేశపెట్టి, 15 రూపాయలు లబ్దిదారుడు చెల్లిస్తే, 165 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని, మన నగరంలో లక్షా 3 వేల 500 మంది బీమా చేయించుకున్నారన్నారు. ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షలు, సాధారణ మరణానికి రెండు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ప్రమాదబీమాగా చెల్లిస్తుందన్నారు. గర్భిణీ ప్రసవమయ్యే వరకు అంగన్‌వాడీ కేంద్రాల పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. బిడ్డపుట్టినప్పటి నుండి చదువు, పౌష్టికాహారం అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, బాహ్మణ, మైనారిటీ కులాల వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు రుణం, లక్షరూపాయలు బ్యాంకు సబ్సిడీ ఇచ్చి రెండు లక్షల రూపాయలు వ్యాపారం నిమిత్తం సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చడానికి నమ్మకం కుదిరేలా అభివృద్ధి చేశామని, ప్రైవేటు పాఠశాలల నుండి మూడు వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారన్నారు. ప్రతీ పేదవాడు చదువు మీద భారం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని, విదేశాలలో చదువుకోవడానికి 10 లక్షల రూపాయలు సాయం చేస్తుందన్నారు. ఎన్టీఆర్ వైద్య పథకంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుందని, రెండున్నర లక్షలు, అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేస్తుందని, 108 రకాల మందులు ఉచితంగా అందజేస్తుందన్నారు. కాకినాడ నగరంలో 220 ఎల్ఈడీ లైట్లు వేసామని, 658 కుళాయి ఉన్నాయని, క్రొత్తగా 82 కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, తెల్లరేషన్ కార్డు గల వారికి 200 రూపాయలకే కుళాయి కనెక్షన్ ఇస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదవారికి మంచి చేయాలని, ఈ వార్డు సభలో సమస్యలుంటే తెలియజేస్తే, వాటిని రాసుకుని, పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జనవరి నెల నుండి నిత్యవవసర సరుకులైన పంచాదార అరకేజి 10 రూపాయలకు అందజేస్తుందన్నారు. అందరికీ ఇళ్ళు నిర్మాణంలో భాగంగా ఇళ్ల స్థలం ఉండి, పట్టా వుంటే ప్రభుత్వం రెండున్నర లక్షల రూపాయలు ఇస్తుందని, 25 వేలు లబ్దిదారుని వాటా, 75 వేలు బ్యాంక్ రుణం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ సుంకరపావని పాల్గొని మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా లేని అభివృద్ధి, ఈ మూడు సంవత్సరాలలో చేసిందని, సమస్యలను చాలా వరకు పరిష్కరించడం జరిగిందన్నారు. 200 రూపాయల పింఛను, 1000 రూపాయలకు పెంచారని తద్వారా చాలా మంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆమె చెప్పారు. నగర పాలక సంస్థ చాలా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని వారిని అభినందిస్తున్నానన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ కె.శివపార్వతి మాట్లాడుతూ కుటుంబ సంక్షేమం సమాజ వికాసం వాటిలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం చంద్రన్న బీమా పాలసీ పట్టాలను అతి థులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ నల్లిబిల్లి సుజాత, తహసీల్దార్ బాల సుబ్రహ్మణ్యం, స్పెషన్ ఆఫీసర్ సతీష్ కుమార్, కార్పొరేటర్లు, ఐసిడిఎస్, ట్రాన్స్కో , హౌసింగ్, పోలీస్, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో పెద్దాసుపత్రి

● అవస్థలు పడ్డ ఆసుపత్రి రోగులు





మనం ఏలూరు సిటీ : ఆంధ్రప్రధేశ్ రాష్ట్రంలో అత్యుత్తమ ఆసుపత్రిగా పురస్కారాన్ని అందుకున్న పశ్చిమగోదావరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి కరెంటు పోయిన తరువాత జనరేటర్‌ను ఆన్‌చేసేవారు లేక రోగులు, వైద్యులు, సిబ్బంది, అత్యవసర విభాగ సిబ్బంది, రోగులు మంగళవారం రాత్రి ఇబ్బందులపాలైయ్యారు. మంగళవారం రాత్రి సమయంలో నగరంలో కొన్ని ప్రాంతాల్లో 30 నిమిషాల సేపు విద్యుత్ నిలిచిపోయింది. కాని ఈ అరగంట సమయంలో ఆసుపత్రిలో అత్యవసర విభాగాలకోసం ఏర్పాటుచేసిన 20 లక్షల విలువ చేసే జనరేటర్‌ను ఆన్‌చేసేఉద్యోగి అందుబాటులో లేడు. అదే సమయంలో ఒకవ్యక్తి ప్రమాధానికిగురై అత్యవసర విభాగానికి చేరుకున్నాడు. విద్యుత్ లేకపోవడంతో వైద్యులు, సిబ్బంది అతనికి వైద్యసేవలు అందిచలేదు. దీంతో అతని కుటుంబసభ్యులు చరవాణిలో దీపాన్ని వెలిగించి ఆ వెలుగులో రోగిని అరగంట సేపు కనిపెట్టుకుని ఉన్నారు. ఈ అరగంట సమయంలో ప్రమాదా నికి గురైన రోగికి ఏదైనా జరిగితే ఎవరు జవాబు ధారి అయిన కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. అత్యవసర విభాగం మాత్రమే కాకుండా ట్రామ ఐసియు, సాధారణ ఐసియు, డయాలసిస్ విభాగం, శస్త్రచికిత్స అనంతరం రోగులను ఉంచే విభాగం, అడ్మినిస్ట్రేషన్ విభాగాలు, మొత్తం విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. గత నాలుగు రోజుల క్రితం ఆసుపత్రి విద్యుత్తు మూడు పేసులలో ఒక పేసు ఆగిపోవడంతో అత్యవసర విభాగానికి వచ్చే విద్యుత్తు నిలిచిపోయింది. అంతేసమయంలో అందుబాటులో ఉండవలసిన కాంట్రాక్ట్ ఎలక్ట్రిషన్ దాదాపు గంటవరకు విద్యుత్తును పునరిద్దరించేందుకు చేరుకోలేదు. అప్పుడు కూడా అత్యవసర విభాగానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇకనైనా ఉన్నతాధికారులు ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.